ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. HVJ37

★★★★ Telephones : 74212. 74343

ఆంధ్రజ్యోతి

"ఆంధ్రజ్యోతి" చందారేట్లు

దినపత్రిక	ఏజెంటుద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
1 నెలకు	9-40	10-00
3 నెలలకు	28-20	30-00
6 నెలలకు	56-40	60-00
12 నెలలకు	112-80	120-00

చిత్ర వార పత్రిక	ఏజెంటుద్వారా రు.పై	పోస్టుద్వారా రు.పై.
3 నెలలకు	9-75	10-40
6 నెలలకు	19-50	20-80
12 నెలలకు	39-00	41-60

సంపుటి 17 సంచిక 305 | విజయవాడ, మే 11, 1977 బుధవారం | 6 పేజీలు 30 పైసలు



"విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని విరమించడం, లేదా తరలించడం అనే ప్రశ్న లేదు": కేంద్ర మంత్రి హోమీ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, మే 10— కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ బిజూ పట్నాయక్ ఎన్నికల తరువాత జూన్ నెలలో స్వయంగా ఇక్కడికి వచ్చి విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం నెలకొల్పే స్థలాన్ని పరిశీలించి, ఇంజనీర్లతో సంప్రతింపులు జరిపి, పని కొనసాగేట్టు చూస్తామని హామీ ఇచ్చినట్టు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

కొద్ది క్షణాల క్రితమే తాను రిట్లిలో వున్న మంత్రి శ్రీ బిజూ పట్నాయక్‌తో టెలిఫోన్‌లో మాట్లాడి, ఇటీవల అయన చేసిన ప్రకటన పట్ల రాష్ట్రంలో అక్కడ దక్కడ ఆందోళన బయలుదేరిందని తెలియజేశానని చెప్పారు.

విశాఖ ఉక్కు కర్మాగారం నిర్మాణం నిలిపివేయడమేకాక, వేరే రాష్ట్రానికి తరలించడమే జరుగుతుందని శ్రీ బిజూ పట్నాయక్ చేసినట్టువచ్చిన ప్రకటన ఆ అభిప్రాయంతో అయన చేయలేదని తనకు స్పష్టపరచినట్టు ముఖ్యమంత్రి వివరించారు.

ఉక్కు కర్మాగారానికి సంబంధించిన వివరాలు సంపూర్ణంగా నాకు గైడు రోజుల క్రితం కేంద్రంనుంచి ఒక లేఖ వచ్చిందని, దానికి సంబంధించిన వివరాలన్నీ సంపూర్ణం జరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు.

నీరు సరిపోదన్న అంశం సరికాదని, దానికి సంబంధించిన వివరాలన్నీ ప్రాజెక్టు నివేదికలోనే వున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు.

రెండు నెలలలో ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన: పరిశీలకుల విశ్వాసం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, మే 10— రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగడానికి శ్రీ వెంగళరావుకు కాంగ్రెసు పార్టీ అధిష్టాన వర్గం అనుమతి యిచ్చినప్పటికి ప్రస్తుత మంత్రి వర్గం ఎంతకాలం అధికారంలో వుంటుందనే అంశాన్ని గురించి రాజకీయ పరిశీలకులు రకరకాలుగా ఊహాగానాలు చేస్తున్నారు.

శ్రీ వెంగళరావు మంత్రివర్గం రెండు నెలలకు మించి అధికారంలో కొనసాగలేదని. శాసనసభ ఎన్నికల వరకు యీ ప్రభుత్వాన్ని కేంద్రం కొనసాగనివ్వదని దాదాపు రాజకీయ పరిశీలకులందరూ నమ్ముతున్నారు.

శాసనసభ బడ్జెట్ సమావేశాలు ముగియగానే రాష్ట్రంలో రాష్ట్రపరిపాలనను విధించడానికి కేంద్రంలో వి జనతాపార్టీ సన్నాహాలు జరుపుతుందని, రాష్ట్రపతి పరిపాలన సమయంలో జనతాపార్టీని రాష్ట్రంలో గట్టి పునాదిమీదనిర్మించడానికి ప్రయత్నంజరుగుతుందని పరిశీలకులు భావిస్తున్నారు. శాసనసభ ఎన్నికల తరువాత జనతాపార్టీ ప్రభుత్వాన్ని నడపడానికి అనుగుణంగా పార్టీని పునర్నిర్మిస్తారని, నవంబర్, డిసెంబర్ నెలలో ఎన్నికలు జరుపడానికి పరిస్థితులు అనుకూలంగా లేకపోతే వచ్చే సంవత్సరారంభంలో శాసనసభకు ఎన్నికలు జరుగుతాయని పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

అయితే ముఖ్యమంత్రి తనకు శాసనబడ్జెట్ సమావేశం తరువాత శాసన సభను రద్దు చేయాలని గవర్నర్‌కు సలహా యిస్తే ఎత్తుకు పై ఎత్తు కాగలదని ఒక సీనియర్ మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి అలా చేస్తే రాష్ట్రపతిపాలన సమయంలో అధర్మ ప్రభుత్వంగా వ్యవహరించడానికి వీలుంటుందని ఆ సీనియర్ మంత్రి అభిప్రాయం.

అయితే ఈ ఎత్తు పైఎత్తులలో ఎవరిపై ఎవరు విజయం సాధిస్తారో వేచి చూడవలసి వుంటుంది.

అయితే ముఖ్యమంత్రిపై వర్చిన ఆరోపణలలో ప్రాథమికమైన కేసు వున్నదని కేంద్రం ప్రకటించి, దర్యాప్తునకు విచారణ సంఘాన్ని నియమించి ఆ వెంటనే మంత్రివర్గాన్ని బర్తరఫ్‌చేసి రాష్ట్రపతి పరిపాలనను విధించడం జరుగవచ్చునని మరికొందరు పేర్కొంటున్నారు.

కాంగ్రెస్‌నుంచి కొందరు మిత్రులతో సహా మాజీస్పీకర్ శ్రీ భగత్ నిష్క్రమణావకాశం

న్యూఢిల్లీ, మే 10— ఉత్తరప్రదేశ్, బీహార్‌లకు చెందిన కొందరు మిత్రులతో కలసి కాంగ్రెసు నుంచి రాజీనామాచేసే విషయమై తాను చర్చిస్తున్నట్టు నేడు లోక్‌సభ మాజీ స్పీకర్ శ్రీ బలిరామ్ భగత్ వెల్లడించారు.

త్వరలోనే తాను నిర్ణయాన్ని తీసుకోగలనని శ్రీ భగత్ "సమాచార్"కు తెలియజేశారు.

శ్రీ భగత్ పలుమార్లు సంవత్సరాలకుపైబడి కాంగ్రెసుతో సంబంధాన్ని కలిగి వున్నారు.

కాంగ్రెసు పార్టీలో ఇటీవల సంభవించిన పరిణామాలు శ్రీ భగత్‌కు అసంతృప్తి కలిగించాయి.

లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెసుపొందిన పరాజయం నుంచి పార్టీ అధినేతలు గుణపాఠాలు నేర్చుకోలేదని అయన భావిస్తున్నారు.

కాంగ్రెసు నుంచి రాజీనామా చేయడం జరిగితే తాను ఫెడరేషనులో పని ఏ రాజకీయ పక్షంలోను చేరబోనని శ్రీ భగత్ చెప్పారు.

అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయ పక్షాల సంబంధాలలో మార్పులు రాగలవని తాను అభిప్రాయపడుతున్నానని. అందుచేత ఎన్నికల తర్వాతనే తన భవిష్యత్తుపై నిర్ణయాన్ని గైకొనగలనని శ్రీ భగత్ చెప్పారు.

బీహార్‌లో పెక్కుమంది కాంగ్రెసు ఎం.ఎల్.ఎ.లు, ముఖ్యంగా వెనుకబడిన వర్గాలకు చెందినవారు జనతాపార్టీ టికెట్ మీద పోటీచేయడానికి ఆత్రుత వహిస్తున్నారని, ముఖ్యంగా ఎన్నికలకు గాను కొందరు లెజిస్లేచర్లకు అట్టి అవకాశం ఇలిచేయవచ్చునని మిగిలినవారు ఇంకా పెండెంట్లుగా వాటిచేసి, ఆ తర్వాత తమ భవిష్యత్తును నిర్ణయించుకుంటారని శ్రీ భగత్ చెప్పారు.

ప్రభుత్వకార్యాలయాలలో మహాత్మాగాంధి చిత్రానికే స్థానం

గ్వాలియర్, మే 10— ప్రభుత్వ కార్యాలయాలలో ప్రధాని చిత్రపటం వుండరాదని. ఏదైనా చిత్రపటం అవసరం వుంటే మహాత్మాగాంధి చిత్రపటాన్ని మటుకే వుండాలని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ ఆదేశాలు జారీ చేశారు.

నిన్న ఇక్కడ జరిగిన జహీరంగ సభలో విదేశాంగ మంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయి ఈ విషయాన్ని వెల్లడిస్తూ, నియంతృత్వానికి దారి తీస్తుంది కాబట్టి వ్యక్తి పూజకు కొత్త ప్రభుత్వం వ్యతిరేకమని తెలిపారు.

జూన్ 10, 12, 14, తేదీలలో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు

పాట్నా, మే 10— బీహార్ శాసనసభకు జూన్ పది, పన్నెండు, పద్నాలుగవ తేదీలలో ఎన్నికలు జరుగుతాయని బీహార్ గవర్నర్ శ్రీ జగన్నాథ్ కౌశిక్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

324 సీట్లకు ఎన్నికలు జరుగుతాయి.

అసెంబ్లీ ఎన్నికలు జరగవున్న దృష్ట్యా నిన్న ఇక్కడ డివిజనల్ కమిషనర్లు జిల్లా అధికారుల సమావేశంలో శ్రీ కౌశిక్ ప్రసంగిస్తూ, పోలింగు కేంద్రాలను స్వాధీనం చేసుకోవడం, ఎన్నికలలో అవకతవకలకు పాల్పడడం వంటి చట్ట విరుద్ధమైన కార్యాలను సహించబోమని హెచ్చరించారు.

గవర్నర్ సలహాదారు లు హైయుతులు జి.వి. ఎల్ నరసిమ్హారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ శరణ్ సింగ్, ఐజిపి శ్రీ ఎస్. మిశ్రా తదితరులు నిన్నటి సమావేశానికి హాజరైనారు.

జూన్ 10,13 తేదీలలో మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు

భోపాల్, మే 10 — మధ్యప్రదేశ్ శాసనసభకు వచ్చేనెల 10, 13 తేదీలలో ఎన్నికలు జరుగనున్నట్టు అధికారవర్గాల వల్ల తెలుస్తున్నది. ఈ విషయంపై రాష్ట్ర గవర్నరు రేపు ఒక ప్రకటన చేయవచ్చని కూడా వారు పేర్కొన్నారు.

నామినేషన్ల దాఖలుకు వచ్చే 19తేది, ఉపసంహరణకు వచ్చే 21వ తేదీ చివరి తేదీలుగా వుండవచ్చని ప్రస్తుత సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

ఓట్ల లెక్కింపు వచ్చే నెల 14, 15 తేదీలలో జరుగుతుంది. అన్ని పరిశీలకులు 15వ తేదీనాటి సాయంత్రానికల్లా వెళ్లిపోవాలి.

పశ్చిమ బెంగాల్‌లో

కలకత్తా, మే 10 — పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి వచ్చే నెల 11, 14 తేదీలలో ఎన్నికలు జరుగుతాయని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి శ్రీ రదిన్ సేన్ గుప్తా నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఎన్నికల నిర్వహణపై రేపు ఒక ప్రకటన వెలువడగలదని శ్రీ సేన్‌గుప్తా చెప్పారు.

జూన్ 14 వ తేదీననే ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని కూడా ఆయన పేర్కొన్నారు.

జూన్ 12 న హర్యానా అసెంబ్లీకి ఎన్నికలు

చండీగఢ్, మే 10 — తొంభై స్థానాలున్న హర్యానా అసెంబ్లీకి వచ్చే నెల 12 న ఎన్నికలు జరుగుతాయని ఆ రాష్ట్రం ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి ఇక్కడకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఎన్నికలకు సంబంధించి రేపొక ప్రకటన జారీ అవుతుంది. నామినేషన్లదాఖలు చేయడానికి ఆఖరు తేదీ వచ్చే 18. వచ్చే 21వ తేదీలోగా నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చును.

జూన్ రెండవ వారంలో రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు

జైపూర్, మే 10— వచ్చేనెల రెండవ వారంలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికపై సాగుతున్నాయి.

రాష్ట్రంలో పోలింగ్ రెండు దశలుగా జరగవచ్చని ఇక్కడి అధికార వర్గాలవల్ల తెలుస్తున్నది. మొదటిదశ పోలింగుకు, రెండవదశ పోలింగుకు మధ్యన రెండు రోజులు గడువుండవచ్చు.

1972 ఎన్నికలలో 184 స్థానాలున్న రాజస్థాన్ అసెంబ్లీలో ఇప్పుడు ఆ సంఖ్య రెండు వందలకు పెరిగింది. రాష్ట్రంలో ఇప్పుడు 1.55 కోట్లమంది ఓటర్లున్నారు.

రాష్ట్రంలో అన్ని ఎన్నికల పక్షాలు ఇప్పుడు తమ తమ ఎన్నికల యంత్రాంగాలను సన్నద్ధం చేస్తున్నాయి.

ఎదిహేను స్థానాలకు పోటీ చేయాలని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నిశ్చయించుకున్నది.

శ్రీ స్వామినాథన్ పర్యటన

న్యూఢిల్లీ, మే 10— గోవా, తమిళనాడు, పుదుచ్చేరిలలో ఎన్నికలకై జరుగుతున్న ఎన్నికల పరిశీలనకై ఎన్నికల ప్రధాన కమిషనర్ శ్రీ టి స్వామినాథన్ నేటినుంచి వారం రోజులపాటు ఆయా రాష్ట్రాలలో పర్యటించనున్నారు.

వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగవున్న మిగిలిన రాష్ట్రాలను కూడా శ్రీ స్వామినాథన్ సందర్శిస్తారని నిన్న ఇక్కడ విడుదలైన ఒక పత్రికా ప్రకటనవల్ల తెలుస్తున్నది.

ఆరోపణలకు సమాధానాలు కేంద్రానికి అందజేత

—ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 10—తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానాలను ప్రాసి కేంద్రానికి పంపించడం జరిగిందని ముఖ్యమంత్రి నేడు పత్రికా విలేకరులకు తెలియజేశారు.

లోక్‌సభ ఉపాధ్యక్షుడు శ్రీ గోడే మురహరి తనపై [illegible] కూడా ముఖ్యమంత్రి [illegible] తదితరులను వివరించారు.

కొన్ని పత్రికలు ముఖ్యమంత్రిచేత రాజీనామాను ఉపసంహరింపజేయడానికై వర్చిన నిమిత్తం అయన ఇక్కడికి వచ్చినట్టు వార్తను ప్రచురించాయని ముఖ్యమంత్రి తెలియజేస్తూ, ఎ. ఐ. సి. సి. సమావేశం నుంచి తాను, అయన హైదరాబాద్‌కు కలిసి వచ్చామని తరువాత శ్రీ ముహరి విజయవాడ వెళ్ళారని ముఖ్యమంత్రి అన్నారు.

కాంగ్రెస్‌కు శ్రీ కె. పి. త్రిపాఠి రాజీనామా

గౌహతి, మే 10—ఐ.ఎన్.టి.యు.సి. అస్సాం శాఖ అధ్యక్షుడు, మాజీ మంత్రి శ్రీ కె. పి. త్రిపాఠి కాంగ్రెస్ పార్టీ నుంచి రాజీనామా చేశారు.

ఢిల్లీలో జరిగిన ఏ.ఐ.సి.సి. సమావేశంలో పార్టీకి ఒక కొత్త రూపాన్ని ఇవ్వడానికి విరుద్ధమైన తర్కాలు గైకొనగలరని తప్పులను అంగీకరించి సవరణలను కోరడం ద్వారా పార్టీకి, ప్రజలకు మార్గవున్న వ్యత్యాసాన్ని కొనగించగలరని ఆశించాను. కాని, పార్టీ పాత పద్ధతినే అనుసరిస్తున్నందుకు విరసనగా రాజీనామా చేస్తున్నట్టు శ్రీ కె. పి. త్రిపాఠి అధ్యక్షుడికి పంపిన లేఖలో తెలియజేశారు.

శ్రీ జె. పి. ఆరోగ్యం బాగా మెరుగు

వారంరోజుల తరువాత ఇండియాకు ప్రయాణం

పియాటల్, మే 10— శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు గ్రాఫ్ అవరేషన్ జరిగిన కుడి చేతికి నేడు శస్త్రచికిత్స జరిగింది. ఆయనకు వైద్యులు నిర్వహిస్తున్న స్పెషల్ ఆస్పత్రి వైద్యులు పేర్కొన్నారు.

శ్రీ జయప్రకాశ్‌కు నేటి ఉదయం తిరిగి రక్త శుద్ధి చికిత్స జరిగింది. వైద్యుడి సలహా మేరకు ఆయన కొన్ని అడుగులు వేశారు.

ఆయనకు నేడు జ్వరం రాలేదు. ఆయనకు జ్వరం రావడానికి కారణభూతమైన కాలిటిసిమ వైద్య ప్రక్రియద్వారా అదుపు చేశారు.

డాక్టర్ క్రిస్టవర్ బ్లాగ్, డాక్టర్ టామ్ పాయర్‌లు శ్రీ జయప్రకాశ్ ఆరోగ్య ప్రగతిని పరిశీలించి స్వదేశానికి తిరుగు ప్రయాణం గురించి నిర్ణయిస్తారు. ఎప్పుడైనప్పటికి, శ్రీ జయప్రకాశ్ మరొక వారం రోజులపాటు అమెరికాలో వుంటారు.

శ్రీ జయప్రకాశ్ ఆరోగ్యం గురించి ఆయన వెంట వెళ్ళిన వైద్యుడు డాక్టర్ మణి సంతృప్తి చెందాడు. డాక్టర్ మణి ముందుగానే నేడు ఇండియాకు బయలుదేరుతున్నారు. ఆయన న్యూయార్క్, లండన్‌లో ఆగి అక్కడ శ్రీ జయప్రకాశ్‌కు రక్త శుద్ధి జరగడానికి ఏర్పాటు చేస్తారు.

తమిళనాడులో మార్క్సిస్టులతో ఎన్నికల పొత్తుకై జనతాయత్నం

మద్రాసు, మే 10— తమిళనాడులో సి.పి.ఐ (మార్క్సిస్టు)తో జనతాపార్టి ఎన్నికల పొత్తు కుదుర్చుకోవచ్చునని కేంద్ర ఇందన విషయాల మంత్రి, రాష్ట్ర జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ సి. రామచంద్రన్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

మద్రాసు రిపోర్టర్సు గిల్డు ఆధ్వర్యాన జరిగిన "మీట్ ది ప్రెస్ ప్రోగ్రామ్"లో పాల్గొంటూ, మార్క్సిస్టుపార్టి రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ ఎ. బాలసుబ్రహ్మణ్యం నిన్న తనతో చర్చలు జరిపారని, బుధవారం నాడు చర్చలు కొనసాగుతాయని ఆయన వెల్లడించారు.

శ్రీ రామమూర్తి ప్రకటన

లోక్‌సభ ఎన్నికలలో జనతాపార్టితో కుదుర్చుకున్న పొత్తును వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కొనసాగించాలని తమ పార్టి అభిలషిస్తున్నట్టు మార్క్సిస్టు నాయకుడు శ్రీ సి. రామమూర్తి నేడు ప్రకటించారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో తమ పార్టీకి, జనతా పార్టీకి మధ్య చర్చలు జరుగుతున్నాయని, ఈ విషయంలో తుది మెరుగైన చిక్కులను తొలగించుకొనడానికి ప్రయత్నాలు సాగుతున్నవని శ్రీ రామమూర్తి తెలిపారు.

పశ్చిమ బెంగాల్‌లో పొత్తు కుదరగల పక్షాన ఆశాభావాన్ని వ్యక్తంచేస్తూ జనతా పార్టి వాస్తవిక దృక్పథితో సమస్యలను పరిశీలిస్తున్నట్టుగా వార్తలు అందుతున్నాయని మార్క్సిస్టు నాయకుడు తెలియచేశారు.

సి.డి. పథకం రద్దు పట్ల మార్క్సిస్టు నాయకుని హర్షం

నిర్బంధపు డిపాజిట్ పథకం (సి.డి. స్కీము) రద్దుపట్ల మార్క్సిస్టు నాయకుడు శ్రీ సి. రామమూర్తి హర్షం ప్రకటించారు. అయితే, డి పాజిట్ రెండవ వాయిదా మొత్తాన్ని ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఖాతాకు జరిపివేయడం తమకు ఆమోదకరం కాదని ఆయన అన్నారు.

సి. ఎస్ డి ఉద్యోగులకు ఇదివరకు చెల్లిస్తున్న దాదాపు చాలా తక్కువగా వుండవని అయిన అన్నారు. జీవన వ్యయం నూటి నిర్ణయంలో అవకతవకల కారణంగా కరవుభత్యంలో తగ్గుదలను ఎదుర్కొనవలసి వచ్చినందున కర్చుండవు డిపాజిట్ మొత్తాన్ని కార్మికులకు తిరిగి చెల్లించవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికల పొత్తు సమస్యపై జనతా నాయకుడు శ్రీ సి. రామచంద్రన్‌తో తమ పార్టీ ప్రతినిధి శ్రీ ఎ. బాలసుబ్రహ్మణ్యం పరిశీలనాత్మక చర్చలు జరిపారని, ఈ చర్చలు సఫలమవుతాయని కూడా ఆశిస్తున్నానని శ్రీరామమూర్తి చెప్పారు.

జనతాపార్టీకి సంబంధం లేకుండా డి. ఎం కె తో తమ పార్టీ ఏ విధమైన ఎన్నికల పొత్తు ఏర్పరచుకోదని కూడా ఆయన స్పష్టంచేశారు.

జనతాపార్టీలో పొత్తు కుదుర్చుకొన్నా, లేకపోయినా కాంగ్రెసు పార్టితో తన సంబంధాలను తెగతెంపులు చేసుకోవడం ఆలిండియా అన్నా డి ఎం కె.కు శ్రేయస్కరమని శ్రీ రామమూర్తి సూచించారు.

తమిళనాడు కాంగ్రెసు ఎలెక్షన్ కమిటీ సమావేశం

తమిళనాడు కాంగ్రెసు అడ్‌హాక్ ఎలెక్షన్ కమిటి తొలి సమావేశం మే 12వ తేదీన జరుగుతుందని ఎ. ఐ. సి. సి అధ్యక్షులు శ్రీ ఎం. వి. కృష్ణప్ప తెలియజేశారు.

నేటి ఉదయం ఢిల్లీ నుంచి రాగానే విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఈ విషయమై తమిళనాడు కాంగ్రెసు కమిటి అధ్యక్షుడు శ్రీ జి. కుడుప్పయ్యా మూప్పనార్‌తో సంప్రతింపులు జరపవలసిన శ్రీ కృష్ణప్ప ప్రకటించారు.

పార్లమెంటరీ ఎన్నికలలో విజయాలు సాధించిన తమ పార్టీకి అసెంబ్లీ ఎన్నికలలో గల విజయావకాశాల గురించి ప్రస్తావిస్తూ తాను పరిశీలకుడిగా వెళ్లాలా వద్దా అనే విషయం నిర్ణయించుకోవడం మాత్రమే మిగిలివున్నదని, వాటి అవకాశాలను పరిశీలించి నిర్ణయించుకోవడానికి వ్యవధి కావాలని శ్రీ కృష్ణప్ప అడుగుతున్నారని చెప్పారు.

డీలర్స్‌లపై కమిషన్ అధ్యక్షుని రాజీనామా

తమిళనాడులో డి. ఎం కె ప్రభుత్వం బర్తరఫ్ అయ్యాక మద్రాసు సెంట్రల్ జైలులో రాజకీయపు ఖైదీలపై జరిగిన నిర్బంధ ఆరోపణలకు సంబంధించి అత్యాచారాల గురించి విచారణ జరపడానికి కమిషనుగా నియమితులైన హైకోర్టు రిటైర్డ్ జడ్జి శ్రీ ఆర్. సదాశివం తన పదవికి రాజీనామా చేశారు.

అమెరికా జైలులో మూడింటికెండెండ్‌లో రిజిస్ట్రేషన్ జడ్జికి సంబంధం వున్నదని డి. ఎం కె ప్రతినిధులు ఆరోపించడంతో శ్రీ సదాశివం కమిషన్ చైర్మన్‌గా పదవి నుంచి రాజీనామా చేసినట్టు తెలుస్తున్నది.

రైల్వే ఆఫీసులలో విజ్ఞప్తుల పరిశీలనకు ప్రత్యేకపు కౌంటర్లఏర్పాటు

న్యూఢిల్లీ, మే 10— అనుదినం రైలు ప్రయాణీకులు, రైల్వే సిబ్బంది నుంచి అందుతున్న అసంఖ్యాక విజ్ఞప్తులు, వినతి పత్రాలను పరిశీలించి చర్యలు తీసుకొనడానికై జోనల్ కార్యాలయాలలోను, డివిజనల్ కార్యాలయాలలోను రైల్వే శాఖ కౌంటర్లను ఏర్పాటు చేసింది.

రైల్వేమంత్రి శ్రీ మధుదండావతె నేడు సమాచార విలేకరికి ఈ విషయాన్ని తెలుపుతూ, ప్రజలనుంచి అందేపత్రాలు సాధారణంగా రైల్వేలు చెల్లించవలసిన మొత్తాలను గురించినవేనని పేర్కొన్నారు. రైల్వే విభాగాలలోను, రిజర్వేషన్‌ల విషయంలోను కలిగించే అసౌకర్యం, అక్రమాలను గురించి కూడా రైలు వాడకందారులు ఫిర్యాదులు చేస్తున్నారని మంత్రి తెలిపారు.

రైల్వే ఉద్యోగుల నుంచి అందే ఫిర్యాదులు అత్యయికస్థితి సమయంలో తమకు జరిగిన అన్యాయాలను గురించి, ప్రమోషన్ నిరాకరణ గురించి అక్రమపాతం గురించి వుంటున్నాయని శ్రీ దండావతే పేర్కొన్నారు.

రైల్వే ఉద్యోగుల నుంచి రోజుకు 700 రైలు వాడకం దారుల నుంచి రోజుకు 600 ఫిర్యాదులు అందుతున్నాయని మంత్రి చెప్పారు. ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కారానికి ఎం.పి. ల ద్వారా ప్రయత్నాలు చేయవద్దని రైల్వేశాఖ కోరింది.

ఉద్యోగ సంఘాలకు అధికారాలు

గుర్తింపుపొందిన ఉద్యోగుల సంఘాలు ఉద్యోగుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావడానికి రైల్వే మంత్రి ఆ సంఘాలకు అధికారాలు యిచ్చారు.

కష్టాలకు గురైన ఉద్యోగులు మంత్రి దగ్గరకు వెళ్ళకుండా వుండేందుకు, వారి సమస్యలను పరిశీలించడంలో జనరల్ మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులు తమ దృక్పథాన్ని మార్చుకొనాలని కూడా శ్రీ దండావతే సలహా ఇచ్చారు.

1977 ఏప్రిల్ 11 నుంచి రైల్వేభవన్‌లో ఏర్పాటుచేసిన కౌంటర్‌కు రోజుకు 100 వినతిపత్రాలు అందుతున్నాయి. రైల్వేశాఖ ఇంతవరకు 10000 వినతిపత్రాలపై చర్యలు తీసుకొన్నదని మంత్రి తెలిపారు.

ఇదివరకటి ప్రభుత్వం చేసిన నిర్ణయాలపై పునఃపరిశీలన జరగాలన్న కొన్ని విజ్ఞప్తుల దృష్ట్యా శ్రీ దండావతే వీటిపై పునఃపరిశీలనకు ఆదేశించారు.

తిరిగి ఎక్స్‌ప్రెస్ లెటర్

—కేంద్ర మంత్రి శ్రీ ఫెర్నాండెజ్ వివరణ

బెంగుళూరు, మే 10 — "ఎక్స్‌ప్రెస్ లెటర్"ను పునఃప్రవేశపెట్టే సమస్యను ప్రభుత్వంపరిశీలిస్తుందని కేంద్ర కమ్యూనికేషన్లు శాఖమంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ తెలియజేశారు.

ఆదివారంనాడు లెటరీ సర్వీస్‌ను ప్రభుత్వం ప్రవేశపెడుతుందా అన్న ప్రశ్నకు సమాధానంగా వివిధ సర్క్యులరులను పునరుద్ధరించవలసిందని కోరుతూ ప్రజల నుంచి అనేక సూచనలు తనకు అందినట్టు అయన పత్రికలవారికి చెప్పారు. ఈ సర్క్యులరులను తొలగించడానికి గల కారణాలను అయన వివరించారు. పోస్టల్ సర్క్యులర్లలో ఈ సంవత్సరం 60 కోట్ల రూపాయలు నష్టం సంభవించగలదని పోస్టల్ శాఖ అంచనా వేసినట్టు అయన పేర్కొన్నారు.

కార్మికులకు, యువకులకు విజ్ఞప్తి

ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దోహదంచేయవలసిందని కేంద్ర కమ్యూనికేషన్లు శాఖ మంత్రి కార్మికులకు, యువకులకు విజ్ఞప్తి చేశారు.

దక్షిణ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఎత్తిన రైల్వే కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రస్తుతం దేశం దారిద్ర్యం, నిరుద్యోగం గ్రామాలలో ప్రాథమిక సౌకర్యాల కొరత, పరిశ్రమలలో పెరుగుదల వంటి సమస్యలను ఎదుర్కొంటున్నదని చెప్పారు

170 లక్షల టెలిఫోన్ పరికరాల ఎగుమతి

ప్రభుత్వ స్వాధీనంలోని ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ 1976-77 లో 1.70 కోట్ల రూపాయల విలువైన టెలిఫోన్ పరికరాలను విదేశాలకు ఎగుమతిచేసిందని శ్రీ జార్జి ఫెర్నాండెజ్ తెలిపారు. ప్రస్తుతం ఈ సంస్థ 3.28 కోట్ల రూపాయల విలువయిన ఎగుమతి ఆర్డర్లను కలిగివుందని అయన చెప్పారు.

పారిశ్రామిక సంస్కృతి

దేశంలో "పారిశ్రామిక సంస్కృతి" తీసుకరావడానికి ప్రభుత్వం సంకల్పించిందని, దీనివల్ల కార్మికులకు గౌరవించతగిన స్థానం లభిస్తుందని కేంద్ర మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

బోనస్ విషయంలో నిర్ణయాన్ని తీసుకునే ముందు క్రెడ్ యూనియన్ల ప్రతినిధులతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని అయన కార్మికులకు హామీఇచ్చారు. ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్‌లో అయిదు గంటలసేపు పనిచేస్తున్నారు. మూడు వేల మంది కార్మికుల అవసరాలను తీర్చే ఒక ఎంహోటళ్లకు కూడా అయిన ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ యు. ప్రసాదరావు కుటుంబానికి 50 వేల విరాళం

హైదరాబాద్, మే 10—పదివాలయంలో ఈ నెల ఆరవ తేదీన జరిగిన కాల్పుల సంఘటనలో మృతి చెందిన శ్రీ యు. ప్రసాదరావు కుటుంబానికి 50 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడానికి డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి కుటుంబ సభ్యులు నిశ్చయించారు.

గతరాత్రి ఇక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ రాజశేఖర రెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు. శ్రీమతి ప్రసాదరావు, ముగ్గురు పిల్లల బాధ్యత స్వీకరించడానికి, వారికి కావలసిన సహాయం చేయడానికి తమ కుటుంబం సిద్ధంగా వున్నదని అయన చెప్పారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 10— విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 10వ డిగ్రీలు.

జనతా కార్యవర్గానికి శ్రీ జైట్లీ రాజీనామా

న్యూఢిల్లీ, మే 10— జనతాపార్టి కార్యవర్గం నుంచి విద్యార్థి నాయకుడు శ్రీ అరుణ్ జైట్లీ రాజీనామా చేశారు.

పార్టి అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్‌కు పంపిన ఒక లేఖలో తనను కార్యవర్గంలో నామినేట్ చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తాను విద్యార్థి పరిషత్ కోసం కృషి చేయాలనే కోర్కెతో వున్నందున నాయకత్వం నుంచి విడుదల చేయవలసిందని అయనను కోరారు.

లోకంతీరు

"ఇదేమన్నా పార్టి ఆఫీసు అనుకున్నారా? మీ ఇష్టం వచ్చినపుడు రావడానికి, పోవడానికి? కూర్చోండి!"

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

సి. డి. ఎస్. రద్దు

పాత ప్రభుత్వం చర్యలలో కార్మికవర్గానికి, మొత్తంపై అన్ని రంగాలలోని ఉద్యోగులకు కష్టం కలిగించినవాటిలో ఒకటి సి. డి. ఎస్. గా వాడుకలోకి వచ్చిన నిర్బంధపు డిపాజిట్ల పథకం. దీన్ని జనతా ప్రభుత్వం ఈ నెల నుంచి రద్దుచేసింది.

ఈ పథకం అయుర్దాయం వచ్చే జులై 6 వ తేదీవరకు వున్నది. కాంగ్రెస్ ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి వచ్చివుంటే దాన్ని మరొక ఏడాది పొడిగించి వుండేదా? ఏమో చెప్పలేము. బహుశా పొడిగించి వుండేదేమో.

జనతా ప్రభుత్వం కూడా ఈ పథకం రద్దు సమస్యపై ఒక నిర్ణయానికి రావడానికి కొంత ఎక్కువ వ్యవధినే తీసుకున్నది. అయితే, ఆ పథకాన్ని రద్దుచేయకపోవడం కార్మికవర్గంలో అసంతృప్తికి తప్పక కారణం కాగలదనే ఉద్దేశంతో దాన్ని తక్షణమే రద్దుచేయడానికి అది నిశ్చయించింది మరి నెల రోజులలో తొమ్మిది రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరుగనుండగా, ఆతరువాత తక్కిన రాష్ట్రాలకు కూడా ఎన్నికలు జరుగవలసి వుండగా ఏ ప్రభుత్వం కార్మికవర్గపు అసంతృప్తిని కోరితెచ్చుకోలేదు గదా?

ఇన్‌ఫ్లేషన్‌ను అరికట్టడానికి అదనపు ధనం చెలామణిలోనికి రాకుండా చేయడానికి పూర్వపు కాంగ్రెసు ప్రభుత్వం 1974 లో పెక్కు చర్యలను తలపెట్టింది. వాటిలో ఒకటి నిర్బంధపు డిపాజిట్ల పథకం. దీని ప్రకారం 1974 జులై 6 వ తేదీ తర్వాత కార్మికులకు, ఉద్యోగులకు లభించే అదనపు కరవుభత్యంలో సగాన్ని నిర్బంధంగా స్తంభింపజేయవలసి వుంటుంది. ఈ చర్యను మొదట రెండేళ్ళపాటు అమలు చేయడానికి ఉద్దేశించారు. ఆ రెండేళ్ళలో పోగుపడిన మొత్తాన్ని అయిదు వార్షికపు వాయిదాలలో తిరిగి చెల్లించాలని నిర్ణయించారు. అందులో మొదటి వాయిదాను నిరుడు చెల్లించినప్పటికి, మొత్తం పథకాన్ని మరొక ఏడాది పొడిగించారు. ఇదే విధంగా ఒక ఏడాదిపాటు అదనపు వేతనాల స్తంభన కూడా జరిగింది.

నిర్బంధపు డిపాజిట్ల పథకం ద్వారా కడచిన మూడేళ్ళలో 1500 కోట్ల రూపాయలను చెలామణిలోనికి రాకుండా స్తంభింపజేసినట్టుఅంచనా. ఇందులో 220కోట్ల రూపాయలను మొదటివాయిదాగా కిందటేడు చెల్లించారు 1976-77లో స్తంభింపజేసిన ధనాన్ని ప్రావిడెంట్ ఫండ్‌లో కలుపనున్నప్పటికి, మిగిలిన ధనాన్ని మరి నాలుగు వార్షికపు వాయిదాలలో చెల్లించవలసి వున్నది

అయితే, మరి రెండు నెలల తర్వాత చెల్లించవలసిన రెండవ వాయిదా ధనాన్ని చెల్లించకుండా ప్రావిడెంట్ ఫండ్‌లో చేర్చడానికే ప్రభుత్వం నిశ్చయించింది ఈ నెల నుంచి తమ జీతభత్యాలలో నిర్బంధపు కోత లేకుండా పూర్తిగా తమకు ముట్టనున్నందుకు కార్మికులు సంతోషిస్తారు. కాని, అదే సమయంలో తమకు జులై 6 వ తేదీ తర్వాత — పూర్వ ప్రభుత్వపు వాగ్దానం ప్రకారం రావలసివున్న రెండవ వాయిదా ధనం రానందుకు వారికి తప్పక అసంతృప్తి కలుగుతుంది.

ఇందుకు ప్రభుత్వం చెబుతున్న కారణం ఒక్కటే. ఒక్కసారిగా పెద్ద మొత్తాలలో ధనం చెలామణిని పెరగనివ్వడం ఇన్‌ఫ్లేషన్‌కు కారణం కాక తప్పదు. నిర్బంధపు డిపాజిట్ల పథకం రద్దుచేయడం ఈ నెల నుంచి అదనంగా చెలామణిలోనికి రాగల ధనం ఏడాదికి 500 కోట్ల రూపాయల మొత్తమవుతుంది. దీనికితోడు ఇంతకుముందు స్తంభింపజేసిన ధనాన్ని కూడా విడుదల చేస్తే ధరలు మరింతగా పెరుగుతాయి. దీన్ని అరికట్టాలన్నదే ప్రభుత్వ వాదం.

కాని, ఈ వాదాన్ని అప్పుడే కొందరు కార్మిక నాయకులు, ముఖ్యంగా వామపక్షాలవారు వ్యతిరేకిస్తున్నారు. నిజానికి ఇది పూర్వపు ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని కొత్త ప్రభుత్వం భంగం చేయడమే అవుతుంది.

ధరల పెరుగుదలను నివారించడానికి లభ్యమయ్యే అనేక చర్యలలో ద్రవ్యం చెలామణిపై అదుపు ఒకటి మాత్రమే. ఈ చర్య కొద్దిపాటి జీతభత్యాలు తెచ్చుకునేవారిపై ఆంక్షలు ఏర్పరచేదిగా వుంటే దాన్ని హర్షించడం కష్టం. ధరలను అదుపుచేయడానికి, సరకులను సులభంగా లభ్యంచేయడానికి ప్రభుత్వం ఇతర విధానాలుగా — ముఖ్యంగా పారిశ్రామిక, వ్యాపార వర్గాలను క్రమశిక్షణకు లొంగేటట్టు చేయడంవంటి పద్ధతులద్వారా— ప్రయత్నించవలసి వుంటుంది. ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి ఇప్పటికి పలుసార్లు ధరల అదుపు విషయమై వ్యాపారవర్గాలను హెచ్చరించారు. కాని, ఆయన హెచ్చరికలు ఇంతవరకు ఫలించలేదు. అందువల్ల ధరల పెరుగుదల నివారణకు మరింత విస్తృతమైన, కఠినమైన చర్యలు అవసరం. ఈ సందర్భంలో జీతాలు, ధరలు, ఆదాయాలకు సంబంధించిన సమగ్ర విధానం ప్రసక్తి ప్రభుత్వ వర్గాల నుంచి వినరావడం ముదావహం.

విద్యాలక్ష్యం ఉద్యోగమా? విజ్ఞానమా?

మనవిద్యారంగం

ప్రకృతిని మచ్చికచేసుకొని అవసరాలకు మలచుకుంటున్నవాడు మానవుడు. భూమిలోకి సొరంగాలు త్రవ్వి మట్టిలోని మాణిక్యాలను వెలికితీసి సొగసులు దిద్దుతున్నవాడు. ఆకాశంలోనికి వ్యోమనౌకలను పంపి అందని చందమామను అందుకుని అందరి రహస్యాలను ఛేదించినవాడు కూడా అతడే. అనంత విశ్వంలోని అద్భుతమైన సౌందర్య రసానుభూతికోసం పుట్టిన ఈ మానవుడు విజంగా దమ్ముడు, అయితే విత్తనము లేనిదే పెత్తనము లేదు"నట్టుగా ప్రకృతి నిగూఢ రహస్యాలను పటాపంచలుచేసే విజ్ఞాన సారథంతో మానవ కల్యాణానికి నూతన ద్వారాలను తెరుస్తున్న అధునిక శాస్త్రీయ దృక్పథానికి విద్య అంకురము, ఆధారము.

కిటుకులేని బ్రతుకు క్లిష్టం అవుతుంది. సూత్రం లేని శరీరం హాస్యంగా మిగిలిపోతుంది. ఇందువల్లనేమో "విద్యలేనివాడు వింతపశువు" అన్న సామెత నాటి నుంచి నేటికి నిత్యం తెలుగునోట మార్మోగుతూనే వుంది మానవుని దిట్టగా మలచాలన్నా, స్పష్టగా రూపొందించాలన్నా, శిష్టగా పూర్తింపజేయాలన్నా విద్యయే వారధి అని కణాద్దాల అనుభవం సాక్ష్యం చెబుతున్నది.

విద్యలక్ష్యం

విద్య లక్ష్యం విజ్ఞానమని పూర్వకాలపు భావన. కాని, నేటి కాలమాన పరిస్థితుల దృష్ట్యా విద్య ఉద్దేశం ఉద్యోగం- జీవనోపాధి. ప్రస్తుతం ప్రాథమికోపాధ్యాయుని నుంచి ప్రొఫెసర్ వరకు, అక్షర జ్ఞానం అబ్బిన మామూలు మనిషి నుంచి మంత్రి పదవుల వరకు విద్యను సంస్కరించాలని. అది జ్ఞానానికి వెలుగుబాట కావాలని. ఉద్యోగానికి ఊతకర్ర కావాలని, పొట్టకింత పెట్టేదిగా వుండాలని, వట్టి జీవితానికి సత్తా రానిచ్చినట్టుగా అలంబనం అవ్వాలని ఎకోన్ముఖంగా పునరుద్ఘాటిస్తున్నారు. కాని ఎవరు, ఎక్కడ, ఎప్పుడు ఎలా చేయాలన్నదే అసలు సమస్య.

మన విద్యాలయాలు, వాటి తీరుతెన్నులు

ఇంటి తరువాత శిక్షణనిచ్చి విద్యార్థులను నుక్షితులయిన పౌరులుగా తీర్చిదిద్దేవి విద్యాలయాలని. ఇవే అదునిక దేవాలయాలని విస్తృతంగాకీర్తింపబడుతున్నాయి. కాని ఒక్కసారి పరిశీలిస్తే విద్యాలయాల నుంచివెలికివస్తున్నవిద్యార్థులలో ఎ స్వల్ప శాతమో తప్ప అందరి జీవితాలు వెలుగుమయం కావడంలేదు మన విద్యాలయాలు పట్టాలిచ్చి పంపేవరకే పాటుపడుతున్నాయి కాని, ఆ తరువాత వారిదారి గోదారే వారి జీవనం దుర్భరమైపోతున్నది. ఇందువల్ల జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, తోటివారికి, సంఘానికి, చివరకి దేశానికి కూడా వారు భారమైపోతున్నారు. ఇలా జరగకూడదు. ఆరోగ్యవంతంగా అభివృద్ధివెంచే దేశానికి నష్టదాయకం. ఇది రూపు మాసిపోవాలంటే విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యా సంస్థలు కొంత చొరవ తీసుకొని సంస్కరణలు చేయాలి.

మన విద్యాలయాలకు, పరిశ్రమలకు నిత్యం పొత్తు వుండాలి ఉద్యోగుల ఎంపిక లోను శిక్షణలోను విద్యాలయాల సహాయం ఇంతవరకు ఏ కొద్ది మోతాదులోనో వుంది, అది చాలదు. జీవనోపాధి సంస్థలకు, పరిశ్రమలకు ఉద్యోగుల ఎంపిక నిమిత్తం ఈ మధ్య చర్చ విజయవాడలో జరిగినందున ఇప్పుడు ఎక్కడ పరిశ్రమలకు. విశ్వవిద్యాలయాలకు పూర్తిగా సంబంధాలు తెగిపోయినట్టయింది ఇందువల్ల విద్యార్థులకు వారు బయటికి వచ్చిన తరువాత ఉపాధి కరవైపోయింది. ఉద్యోగంలో చేయబోయే పని కొత్తదైపోయింది. ఇది విద్యా వ్యవస్థకు ఆరోగ్యకరం కాదు. కావున, విశ్వవిద్యాలయాలు ఈ దుస్థితిని తొలగించాలంటే, స్వయంగా కొన్ని చిన్న తరహా పరిశ్రమలను స్థాపించాలి ఇందుకు అనుకూలమైన పరిశ్రమలు: బుక్ బైండింగ్, పెన్సిళ్ళు, అగ్గిపెట్టెలాయారీ రెడీమేడ్ దుస్తులు. నేతపనులు. అచ్చు పనులు, ఎండ్లపొడి తయారీ మొదలైనవి, ఈ తరహా పరిశ్రమలకు విద్యార్థులు అతిగా కష్టపడవక్కర లేదు. దుస్తులు పాడుకావి పనులు కూడా. అదిగాక ఈ తరహా పరిశ్రమలకు భారీగా డబ్బు అవసరం వుండదు ఇవి వినియోగిత వస్తువులు కాబట్టి మంచి మార్కెట్టుకూడ వుంటుంది.

ఆర్థిక సహాయం

విశ్వవిద్యాలయాలు అద్వర్యం వహించి తమ విద్యాలయాలలోను, తమ అనుబంధ కళాశాలలలోను ధనసహాయం చేసి ఈ తరహా పరిశ్రమలను స్థాపించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం, విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం, లేదా కేంద్రప్రభుత్వం ఇందుకు ధనసహాయం అందించవలసి వుంటుంది. ధనవంతులైన అనుబంధ కళాశాలలు కొన్ని వ్యయంగా ఈ పరిశ్రమలను స్థాపించవచ్చు. ఇందుకువిశ్వవిద్యాలయాలు వీటికి అనుమతి మంజూరుచేస్తే సరిపోతుంది.

విద్యా వ్యవస్థలో నూతన శకం

చిన్న తరహా పరిశ్రమలను కళాశాలలో విశ్వవిద్యాలయాలలో స్థాపించినందువల్ల విద్యావ్యవస్థలో నూతన శకం ఆరంభమవుతుంది విద్యార్థులలోను, అధ్యాపకులలోను చైతన్యం ఏర్పడి విద్యార్థులలో క్రమశిక్షణ అలవడుతుంది, ఇద్దరికీ చేతివిందా ఎవివుంటుంది అప్పుడు అందరూ విమర్శిస్తున్నట్టుగాకాక. అధ్యాపకులలో విరామం లగ్గి సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి యువశక్తి అపారమైనది దానిని ఉత్పత్తివైపు అభివృద్ధి ఎతకానికి ఈ విధంగా సులభంగా మళ్ళించవచ్చు. దాలా తక్కువ శ్రామిక శక్తితో ఉత్పత్తిని ఎక్కువ చేయవచ్చు పదుపుకు నోచుకోని, శక్తిలేని ఎంతోమంది పేద విద్యార్థులకు ఇందులో జీవనోపాధి కలిగించవచ్చు. పేద విద్యార్థులకు కొంత జీతం యిస్తూ ఆ జీతాన్ని కళాశాల పదువు ఖర్చులకై వినియోగపడేట్టు చేసి అటు పదువు ఇటు జీవనోపాధి రెండూ కల్పించవచ్చు.

కాపుడ్సు విద్యార్థులకు ఇందువల్ల కొన్ని ప్రత్యేక ప్రయోజనాలు చేకూరుతాయి వారి సబ్జక్టులలో ఒకటైనవ్యాపార గణక శాస్త్రాన్ని దీనిలో జరిపితగినదిగాకాక. ఈ పరిశ్రమలలోని లెక్కల ప్రత్యక్ష అనుభవంద్వారా నేర్చుకోవచ్చు. ఇందువల్ల వారు కళాశాల వదిలినప్పటికి ఎక్కడైనా ఈ అనుభవాన్నిబట్టి త్వరగా ఉద్యోగం సంపాదించుకునే అవకాశం వుంది.

ఇక కాపుడ్సులోనే మరొక సబ్జక్టు అయిన వాణిజ్యశాస్త్రం కూడా ఎదో ఊహాలోకంలో విసడమేకాక ప్రత్యక్షంగా ఈ చిన్నపరిశ్రమల నిర్వహణలో నే తెలుసుకొవచ్చు. బయట ఏదన్నా వ్యాపారాన్ని నిర్వహించాలన్నా ఇది ఉపయోగపడుతుంది. ఇక కాపీంగ్‌కు ఈ పరిశ్రమలు కొట్టవచ్చినట్లు కనిపించే ఉదాహరణలు. చిన్న తరహా పరిశ్రమలలోని లెక్కలు బాస్టింగ్ లెక్కలకు పరిగ్గా సరిపోతాయి. పైగా, విద్యా సంస్థలు ఈచిన్న తరహా పరిశ్రమల స్థాపన వలన విద్యా - పారిశ్రామిక సంస్థలుగా రూపొంది వ్యాపారము, విద్య రెండు దంపతుల వలె కాపురం చేయగలవు. ఇది దేశ ప్రయోజనాలను యినుమడింపజేస్తుంది.

విద్యార్థులకు క్రమశిక్షణ, పేద విద్యార్థులకు జీవనోపాధి, ప్రత్యక్ష విద్యా బోధన — వీటి వలన విద్యార్థుల జీవితాలు సౌభాగ్యవంత మౌతాయి! దాదు సల్పెరుగా తయారు కాగలదు.

కళాశాల పరిశ్రమలలో తయారైన వస్తువులు సహకార చౌక దుకాణాల ద్వారా కళాశాలలలోనే అమ్ముడవంలన వినియోగదారులకు తక్కువ ధరకు వస్తువులు లభ్యమై ప్రజాజీవనవ్యయం తగ్గిపోగలదు ఇందువలన వ్యాపారంగం ప్రజల చెప్పు చేతలలో వుండగలదు.

ఈ పరిశ్రమలను కళాశాల స్థాయిలో కాక ఉన్నతపాఠశాల స్థాయిలో కూడా స్థాపించవచ్చు. కాని, ఉన్నత పాఠశాల స్థాయిలో విద్యార్థిమనస్సు పరివర్తన చెందదు కాబట్టి పదువు- ప్రత్యక్షక్రమ రెండూ చేయడం దుర్లభం. కనుక. కళాశాల స్థాయిలో విద్యార్థులకే ఇది సాధ్యం, సార్థకమవుతుంది కూడా.

దేశ సౌభాగ్యం భావిభారత పౌరులపై ఆధారపడి వుంది నవభారత నిర్మాణం జరగాలంటే. సుశిక్షితులైన విద్యార్థుల అవసరం. ఇందుకు ఉన్నత స్థాయికి చెందిన కళాశాలలు కావాలి కళాశాలల్లో విద్య ఉపాధి రెండూ సమకూరాలి. ఇవి రెండూ సమకూరాలంటే కళాశాలల్లో చిన్న తరహా పరిశ్రమలు స్థాపించవలసిన అప్పుడు చిరకాలం నుంచి మన వాయకులు ఆశించిన, ఇప్పుడు మనం వాంఛిస్తున్న విద్యా వ్యవస్థ తద్వారా నవభారతాన్ని నిర్మించుకోగలం. ప్రపంచంలో దానికి ప్రతిష్ఠలు పెంచి పేరుతెచ్చుకోగలిగినవారమవుతాం. అందుకోసం మనం చేయగలిగినంత చేయడానికి ప్రయత్నిద్దాం.

—శ్రీ జి. రమణయ్య

1977 మే 11 బుధవారం	1977 మే 12 గురువారం
శ్రీ పింగళనామ సంవత్సరం వైశాఖ బహు నవమి: రా॥ 1-25 దశమి: ఉ॥ 9-37 వర్జ్యం: సా॥ 4-50 నుంచి 6-26 వరకు	శ్రీ పింగళనామ సంవత్సరం వైశాఖ బహు దశమి రా॥ 1-06 శతభిషం ఉ॥ 9-42 వర్జ్యం. సా॥ 4-12 నుంచి 5-49 వరకు

చిత్రసీమ

"బ్రతుకే ఒక పండుగ" - సమీక్ష

అందరాలైన ఒక అనాథ కరుణారసపూరితమైన గాథే ఈ చిత్రం.

రాధకు ఒక మేనత్త ఆ మేనత్తకు ఒక కుమార్తె సుబ్బలక్ష్మి. ఆ ఇంటిలో రాధ ప్రతిపత్తి పనికత్తె చేసేది వెట్టి చాకిరీ. అత్త అత్త కూతురు పెట్టే బాధలను రాధ ఓర్పుతో భరిస్తూ వుంటుంది.

ఆ పెద్ద భవంతిలో ఒక గది అద్దె కోసం ఇద్దరు యువకులదాగా. వారిలో గోపాల్ "లా"విద్యార్థి రెండవవాడు బాబ్జీ నిరుద్యోగి. బాబ్జీకి, సుబ్బలక్ష్మికి ప్రేమ పెరిగి, పెళ్ళి అయింది.

రాధ ఎడే బాధం గోపాల్‌కు ఆవేదన కలిగిస్తాయి. మేనత్త ఒకనాటి రాత్రి వర్షం కురుస్తున్న సమయంలో ఆమెను కొట్టి, ఇంటి నుంచి వెళ్ళగొడతుంది. ఇంటికి వస్తున్న గోపాల్ రాధను తన గదికి తీసుకువెడతాడు. తరువాత పెళ్ళి

రాధకు ఆపరేషన్ చేస్తే కంటి చూపు వస్తుందని గోపాల్ ఆమెకు ఆపరేషన్ చేయిస్తాడు. రాధ మేనత్త ప్రోద్బలంతో గోపాల్ మేనమామ పరహాలయ్య గోపాలి లేని సమయంలో అసుపత్రికి వచ్చి గోపాల్‌కు ఇదివరకే పెళ్ళి అయిందని, ఒక కూతురక రాధతో చెబుతాడు.

గోపాల్ జీవితంలో తాను అడ్డుగా నిలవరాదని ఆమాయకురాలై నరాధ ఆత్మహత్యచేసుకోబోగా, ఒక క్రైస్తవ మతాధ్యక్షుడు ఆమెను కాపాడుతాడు.

ఈ విషయాలేమీ తెలియని గోపాల్ రాధ కోసం వెదకిస్తుండగా, అతనికి సీత నిచ్చి వివాహాన్ని చెప్పి చేస్తాడు న్యాయవాది అయిన గోపాల్ తరువాత జడ్జి అవుతాడు

రాధ కుమారుడు రవి పెద్దవాడై ఎమ్. ఎస్సి. స్థాయివుతాడు, గోపాల్‌కు కుమార్తె కలిగి సీత మరణిస్తుంది.

తర్వాత కథ అనేక మలుపులు తిరిగి చివరికి రాధ బ్రతుకు పండుగ అవుతుంది.

గోపాల్‌గా ఆనంద్. రాధగా రాధిక. ఆమె మేనత్తగా సూర్యకాంతం, సుబ్బలక్ష్మిగా రమాప్రభ తమపాత్రలలో ప్రేక్షకుల మెప్పు పొందుతారు. ఇంకా శ్రీధర్. రవాలి, చంద్రమోహన్, సత్యప్రియ. రామలింగయ్య. కె. వి. తలం మొదలైనవారు నటించారు!

వి. రమణయ్య సమర్పించిన ఈ చిత్రానికి మాటలు సత్యానంద్. పాటలు. ఆత్రేయ. అప్పలాచార్య వ్రాయగా, కె. వి. మహాదేవన్ సంగీతం.

ఈ ఈస్ట్‌మన్‌కలర్ చిత్రానికి దర్శకత్వం వి. చంద్రశేఖరరెడ్డి, సై. క్రిష్ణవర్. వి. హనుమంతరావు నిర్మాతలు శ్రీ కృష్ణాఫిల్మ్స్ రిలీజ్.

పుస్తకాలపుకబుర్లు

గురజాడ సంస్మరణ సంచిక

కాలం గడుస్తున్న కొద్దీ కొందరు రచయితలను ప్రజలు మరచిపోతారు మరి కొందరిని కాలం గడుస్తున్న కొద్దీ అధికమయ్యే పూజ్యభావంతో గుండెలలో ఎదిని పదిలపరచుకుంటారు

ఈ రెండవ కోవకు చెందిన మహా రచయిత గురజాడ అప్పారావుగారు. శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి అన్నట్టు గురజాడ అప్పారావుగారు మరణించిన తరువాతనే జీవించడం మొదలుపెట్టారు.

రష్యన్ మహారచయిత గొగోల్ "ఓవర్ కోట్" అనే గొప్ప కథ వ్రాశారు. మొత్తం రష్యన్ సాహిత్యమే గొగోల్ ఓవర్ కోటులో నుంచి వచ్చిందని సాహిత్యవేత్తలు అంటూ వుంటారు. తెలుగులో అదునిక సాహిత్యం కూడా ఇంతే, అది గురజాడ వారి కోటు జేబులో నుంచి వచ్చినదే.

గురజాడ కంటె గొప్ప కవిత, గొప్పకథ, గొప్ప నాటకం వ్రాసినవారున్నారు అయినా ఆయనను తెలుగువారు మహాకవిగా, మహారచయితగా ఎందుకు పరిగణిస్తున్నారు? ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వగల విధంగా వెలువడిపుట్టిదే దక్షిణధ్రువ ఆంధ్ర సంఘంవారు ఈ మధ్య వెలువరించిన "గురజాడ సంస్మరణ సంచిక."

దీని గౌరవ సంపాదకుడు "నేషనల్ హెరాల్డ్" ఎడిటర్ శ్రీ ఎం. చలపతిరావు. అయినా ఈ సంచికలోని వ్యాసాలన్నింటిని సేకరించడంలో అచ్చు వేయించడంలో శ్రమించిన వారు డాక్టర్ కావూరి రమేష్‌బాబు, ఆయనకు ఇది "లేబర్ ఆఫ్ లవ్".

ఈ సంచికలో ఇంగ్లీషు విభాగం 70 పేజీలు, తెలుగు విభాగం 180 పేజీలు. కొన్ని కొత్తగా ఈ సంచిక కోసమే వ్రాయించినవి కాగా, ఎక్కువ భాగం ప్రసిద్ధ రచయితలు, విమర్శకులు అప్పుడప్పుడు వివిధ పత్రికలలో వ్రాసిన వ్యాసాలు. తెలుగు విభాగంలో మొదటి రచన పూసపాటి రాజకుమారి దేవి గారు వ్రాసిన "బేహద్దీ జాతగాడు". ఆ తర్వాత రచన తెన్నేటి విశ్వనాథంగారిది. వీరిద్దరు తమ జ్ఞాపకాలను మరికొంత విస్తృతంగా వ్రాసి వుంటే ఎంత బాగుండేదోనపిపిస్తుంది. ఇంకా విశ్వనాథ భీమిడిపాటి, శ్రీపాద. శ్రీశ్రీ. కొడవటిగంటి. ఆంధ్ర మొదలైనవారి రచనలు ఇందులో వున్నాయి.

ఇంగ్లీషు విభాగంలో రాజమన్నార్, రొణంకిఅప్పలస్వామి. అనంత డానకిరామ్ నాథ్, రమేష్‌బాబు మొదలైనవారి రచనలున్నాయి గురజాడ సాహిత్య ప్రపంచం గురించి ఒక సమగ్రావగాహనను కొరుకునే వారికి. పరిశోధకులకు, సాధారణ పాఠకులకు కూడా ఈ సంచిక ఎంతో ఉపయోగకరం. దీన్ని సంకలించిన దక్షిణ ధ్రువ ఆంధ్ర సంఘంవారు అభినందనీయులు. (ప్రతులకు: నవోదయ ఎర్లి బర్డ్. విజయవాడ-2 వెల 25 రూపాయలు.)

జన వాక్యం

నస్యరక్షణ పరికరాల కొనుగోలు సబ్సిడీ పథకం: కొన్ని సూచనలు

అనేక నస్యరక్షణ పరికరాలను 1976 అక్టోబరు 16 1977 ఏప్రిల్ 13 తేదీలలో ముగిసిన రేట్ కాంట్రాక్టులలో చేర్చడం ద్వారావాగ్దానంచేసిన వాటిలో కొంతవరకు నెరవేర్చినందుకు వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ టి. ఎన్ ఆర్. రావుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

అయినప్పటికి ఇంకా దేశంలోని చాలా నస్యరక్షణ పరికరాలు, ముఖ్యంగా చేతితో ఉపయోగించే ఎలుపరికరాలను రేట్ కాంట్రాక్టులో చేర్చలేదు.

ఆ విధంగా వ్యవసాయదారులకి 1976 అక్టోబరు 16 రేట్ కాంట్రాక్టులు శివ ప్రజాజీ నిబంధనల ప్రకారం సబ్సిడీ పథకం క్రింద, తాను కోరుకొన్న పరికరాలను పొందగలిగే అవకాశాలు ఇంకా చాలవరకు నిరోధించబడ్డాయి.

పరికరాల కొనుగోలులో ఇంటెంటింగు అధికారులు స్థానికంగా ఉండే మా తరహా నస్యరక్షణ పరికరాల తయారీ యూనిట్లకు ప్రాధాన్యం ఇవ్వవలసివుంది అయితే అనేక సందర్భాలలో ఇట్టి యూనిట్లు తనకు వచ్చే అర్డర్లకు సరఫరాలు అందివ్వలేక పోతున్నాయి.

దీని పర్యవసానంగా ఇండింటింగు ఆఫీసర్లు తమకు కేటాయించబడిన నిధులను ఉపయోగించుకోలేక పోతున్నారు

రైతుకిచ్చిన సబ్సిడీని రేట్‌కంట్రాక్టర్ ఉదహరించిన అత్యంత తక్కువ ధరగల పరికరాలను కొనుగోలు చేయడానికి ఉపయోగించాలనే నిబంధన ఉన్నందున సాధారణంగా అట్టిపరికరాలకు గిరాకీ లేనందున రైతు తనకిచ్చిన సబ్సిడీ మొత్తాన్నివినియోగించుకోలేకపోతున్నాడు

రేట్ కాంట్రాక్టులో ఉదహరించిన అన్ని రకాల తయారీల కొనుగోలుకు వాటి ధరలతో నిమిత్తం లేకుండా సబ్సిడీలు వినియోగించుకోవడానికి అవకాశాన్ని పునరుద్ధరించాలని పదోరోజుపారి పనని చేస్తున్నాను. ఇదే జరిగితే, అది ప్రయోజనం 1967 మే 12 వతేదీన జారీచేసిన ఉత్తర్వులోని ఆదేశిక మార్గాలకు అనుగుణంగా వుంటుంది

పి. సాంబశివరావు అనంతపురప్పాడు

బస్సు సీటుకోసం ప్రయాణీకుల యుద్ధం

వారం రోజులనుంచి భాజపేట బస్సు స్టాండులో బస్సులను నిలపడంలేదు. ఉదయం నుంచి సాయంత్రంవరకు ప్రయాణీకులు నిలచి, నడవలేక చాల ఇబ్బంది పడుతున్నారు. ప్రతి బస్సు నిండుగా వస్తున్నది. దిగవలసినవాడు వుంటే ఊరికి అవతల నిలిపించి వెడుతున్నారు ఒక దేశస్టాండులో నిలిపిన 20 మంది బస్సునుంచి దిగితే ఒకనిపం అయిదుగురిని కూడా ఎక్కించుకోవడంలేదు ఏమని అడిగితే ఓవర్‌లోడు చెయ్యము అని కండక్టర్ల సమాధానం.

మార్గమధ్యంలో వున్న ఏలేశ్వర ప్రయాణీకుల బాధ వర్ణనాతీతం. ఆర్ టి సి. బస్సులు వచ్చినప్పటినుంచి గ్రామంలో కడుపుకు పెట్టే బస్సులు బాగా వెడుతున్నా నిలపడంలేదు.

మెదుకూరులో బస్సు ఆగినవుడు ఎక్కవలెనంటె చిన్న యుద్ధం చేసినట్లే అవుతున్నది అక్కడ కంట్రోలర్లు వుంటారు ప్రయాణీకులు ఎంతమంది వున్నది కనిపిస్తూనే వుంటారు. తగిన ఏర్పాట్లు చేసి డిపోలకు ఫోన్ చేసి బస్సులు వచ్చే ఏర్పాట్లు చేయవచ్చు. అది కష్టమం అట్టిందు కానేవారే లేరు.

ప్రొద్దుటూరులో కూడా ఈ ఇబ్బంది వున్నది.

బస్సు వచ్చినవుడు లోపలికి ప్రవేశం కొరకు జరిగే యుద్ధంలో చాల మంది దెబ్బను పోగొట్టుకుంటున్నారు. మహిళలు నగలనుకూడా పోగొట్టుకుంటున్నారు కొందరికి దెబ్బలు కూడా తగులుతున్నాయి

కడప-మైదుకూరు బస్సును ప్రత్యేకంగా వేయవలెనని కోరుతున్నాను.

పాలేరు వున్నా నిలపకుండా వెళ్ళేవారి పట్ల తగిన చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతున్నాను.

జి. వి. రమణరావు
సిద్ధాంతపురం, కడప జిల్లా

బెర్లిన్ ప్రతిపత్తికి భంగం వాటిల్లితే ప్రాక్పశ్చిమ దేశాల సామరస్యానికి ముప్పు: అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ అధినేతల హెచ్చరిక

లండన్, మే 10— బెర్లిన్‌కు గల ప్రత్యేక ప్రతిపత్తికి ఎటి విహూతం కలిగినప్పటికి ప్రాక్-పశ్చిమరాజ్యాల మధ్యగల సామరస్యం చెడుతుందని నాలుగు పాశ్చాత్య రాజ్యాలు హెచ్చరించాయి.

అమెరికా అధ్యక్షుడు శ్రీ కార్టర్, బ్రిటిష్ ప్రధాని శ్రీ జేమ్స్ కలహన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు శ్రీ గిస్కార్డ్ డియెస్టాంగ్, పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ శ్రీ హెల్మట్ స్మిట్ జరిపిన సమావేశం తరువాత విన్న జారీ అయిన ప్రకటనలో ఈ హెచ్చరిక వుంది.

1971 సెప్టెంబర్ 3వ తేదీన బెర్లిన్‌పై కుదిరిన ఒప్పందం ప్రాధాన్యతను ఈప్రకటనలో పేర్కొన్నారు బెర్లిన్‌ను ఎరిపాలించడంలో అమెరికా, సోవియెట్ యూనియన్, ఫ్రాన్స్, బ్రిటన్‌ల పాత్రను ఈ ఒప్పందం ఎటిస్థం చేస్తున్నది

1971 ఒప్పందాన్ని తు.చ తప్పకుండా అమలుచేయాలని. ప్రాక్ పశ్చిమదేశాల మధ్య సామరస్య సాధనకు యిది అవసరమని మూడు పాశ్చాత్య దేశాలు స్పష్టం చేశాయి.

1971 ఒప్పందంలో బెర్లిన్‌కు పశ్చిమ జర్మనీకి మధ్యగల సంబంధాలను పేర్కొన్నారు. ఈ సంబంధాలను కొనసాగించడమేకాకుండా. ఇంకా అభివృద్ధి చేయాలని ఈ ప్రకటనలో అన్నారు.

ఇది ఇలా వుండగా పిరియా, భూమిపై తొర్డాన్, పొడిఅరేబియా దేశాలు సిరియా, విమోచన సంస్థ కలిసి ఒక పాలస్తీనా దేశాన్ని ఏర్పాటు చేయడానికి సంగీకరించినట్టు పిరియా ప్రభుత్వ ప్రతినిధి దమాస్కస్‌లో ప్రకటించారు.

హిమాచల్‌ప్రదేశ్‌లోని 68 అసెంబ్లీ స్థానాలకు జనతాపార్టీ పోటీ

న్యూఢిల్లీ, మే 10 — వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో హిమాచల్ ప్రదేశ్‌లోని 68 స్థానాలకు జనతా పార్టి పోటీ చేస్తుంది.

జనతా పార్టీ హిమాచలప్రదేశ్ విభాగం అధ్యక్షుడు శ్రీ కిషోరీలాల్ వైద్య అధ్యక్షతన జరిగిన ఎన్నికల కమిటీ అత్యవసర సమావేశంలో ఈ మేరకు ఒక నిర్ణయం గైకొన్నది.

అన్ని స్థానాలకు పార్టీ అభ్యర్థులను ఖరారు చేయడానికి ఈనెల 13,14 తేదీలలో సిమ్లాలో రెండు రోజుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కూడా కమిటీ నిశ్చయించింది.

అధిక వర్షం కురవడం నగరంలోని పెక్కు పల్లపు ప్రాంతాలు జలమయమైనట్టు తిరువనంతపురం వార్త.

పాలస్తీనా దేశం శ్రీ కార్టర్ మద్దతు

జెనీవా, మే 10— పాలస్తీనా ప్రజలకు మాతృభూమిని ఏర్పాటు చేయడానికి అమెరికా అధ్యక్షుడు శ్రీ కార్టర్ తన మద్దతును ప్రకటించారు.

సిరియా వాయకుడు శ్రీ హఫీజ్ అసాద్‌తో 3 గంటలసేపు చర్చించి ప్రారంభించడానికి ముందు శ్రీ కార్టర్ విలేకరుల సమావేశంలో మాట్

నిర్బంధ డిపాజిట్ల పథకం ఉపసంహరణ: మే నెలనుంచి అమలుకు రాష్ట్రపతి ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, మే 9— ఇంతకాలం అదనపు ఆదాయపుత్వంలో సగభాగం పట్టివేతకు ఉపయోగించిన 1974 అదనపు వేతనాల నిర్బంధ డిపాజిట్ చట్టాన్ని ప్రభుత్వం నేడు ఉపసంహరించుకున్నది. ఈ మేరకు తాత్కాలిక రాష్ట్రపతి నేడొక ఆర్డినెన్సు జారీ చేశారు. ఈ ఆర్డినెన్సు ప్రకారం నిర్బంధ డిపాజిట్ల చట్టం ఉపసంహరణ నిర్ణయం తక్షణం అమలులోకి వస్తుంది. అనగా 1977 మే నెలకు ఇచ్చే జీతంలో నిర్బంధ డిపాజిట్ కోత ఉండబోదు.

నిర్బంధ డిపాజిట్ పథకం ఉపసంహరణ నిర్ణయంవల్ల ఉద్యోగులు ఇంటికి తీసుకువెళ్ళే నికర వేతనం సాలీనా సుమారు ఐదు వందల కోట్ల రూపాయలు పెరుగుతుంది.

అయితే రాష్ట్రపతి నేడు జారీచేసిన ఆర్డినెన్సు ప్రకారం గతంలో కోత పెట్టిన నిర్బంధ డిపాజిట్ మొత్తాన్ని వాయిదాలలో తిరిగి చెల్లించడం జరగదు. దీనివల్ల ఉద్యోగుల ప్రావిడెంటుఫండు అక్కౌంటులో కలిపివేస్తారు. అయితే, ప్రావిడెంటు ఫండు వర్తించకుండా వున్న ఉద్యోగులకు ఈ మొత్తాన్ని నగదు రూపంలో చెల్లిస్తారు.

మే 31నగాని, జూన్ 1నగాని చెల్లించే 1977మే నెల జీతంలో నిర్బంధ డిపాజిట్ కోత ఉండబోదని ఆర్థిక మంత్రిత్వశాఖ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో నేడు వెల్లడయింది.

వారం వారం చెల్లించే వేతనాలుగల ఉద్యోగుల విషయంలోకూడా ఈ తక్షణ ఉపసంహరణవర్తిస్తుంది మేలవ తేదీ గాని ఆ తేదీనగాని చెల్లించే వారవు వేతనం ఈ కోతలేకుండానే చెల్లింపబడ్డునని ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

అదే సందర్భంలో నిర్బంధ డిపాజిట్ పథకం క్రిందగల బకాయిల రికవరీని కూడా ఈ ఆర్డినెన్సు మాఫీ చేస్తున్నది.

గతంలోవట్టివేసిన నిర్బంధ డిపాజిట్ మొత్తం తిరిగి చెల్లింపులు లేకుండా దానిని ప్రావిడెంటు ఫండులో కలిపివేయాలన్న నిర్ణయం, ద్రవ్యోల్బణం పెరుగుదలను అరికట్టేందుకు ఉద్దేశించి గైకొన్నదని ఈ పత్రికా ప్రకటన పేర్కొన్నది.

జనతా పార్టీ కార్యవర్గ సభ్యులుగా జగ్జీవన్‌రామ్, బహుగుణ

న్యూఢిల్లి, మే 9— పార్టీపై ప్రజాస్వామ్య కాంగ్రెసు చైర్మన్ శ్రీ జగ్‌జీవన్ రామ్ ప్రధాన కార్యదర్శి శ్రీ బహుగుణ జనతాపార్టీ కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు.

నేటి సాయంత్రం కార్యవర్గ సమావేశానంతరం ఈవిషయాన్ని విలేకరులకుజనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ తెలియపరచారు. కార్యవర్గ సభ్యుల సంఖ్యను తొలుత ప్రకటించినట్టు 41కి బదులు 48 చేయాలని నిశ్చయించినట్టు కూడా ఆయన తెలిపారు.

శ్రీ ఆర్. కె. హెగ్డేను పార్టీ అధికార కార్యదర్శిగా నియమించినట్టు ప్రకటించడంతో ప్రస్తుతం గల కార్యవర్గం సంఖ్య 38కి పెరిగింది మిగతా ఎనిమిది మంది కార్యవర్గ సభ్యుల పేర్లను త్వరలో ప్రకటించనున్నట్టు శ్రీ చంద్రశేఖర్ వెల్లడించారు.

కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిపాదనకు స్వస్తి

ఎన్నికలు జరుగబోయే రాష్ట్రాలలో పార్టీ పరిశీలకులను ప్రకటించడంతో కేంద్ర ఎన్నికల సంఘం ఎర్పాటు ప్రతిపాదనకు స్వస్తివలికినట్లేనని శ్రీ చంద్రశేఖర్ తెలిపారు.

రద్దుకాక పూర్వం వివిధ రాష్ట్రాలలోని అసెంబ్లీలలోవున్న జనతా పార్టీ నాయకులను ఆయా రాష్ట్రాలలోని పార్టీ ఎన్నికల పరిశీలకులు సంప్రతింపులకు పిలవాలని కార్యవర్గం నేటి సమావేశంలో నిర్ణయించిరి.

నేటి కార్యవర్గ సమావేశానికి ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి, హోమ్ మంత్రి శ్రీ చరణ్ సింగ్, రక్షణమంత్రి శ్రీ జగ్జీవన్ రామ్ హాజరయ్యారు. శ్రీ జగ్జీవన్‌రామ్ జనతాపార్టీ కార్యవర్గ సమావేశానికి హాజరు కావడం ఇదే తొలి సారి.

రాష్ట్రాలలో జనతాపార్టీ ఎన్నికల ప్రణాళికల ముసాయిదాను ఆమోదించే నిమిత్తం ముగ్గురు సభ్యుల సంఘాన్ని కార్యవర్గం నేడు ఎర్పాటు చేసింది. ఈ కమిటీలో శ్రీ అశోక్ మెహతా, శ్రీ బాల్ పాయి, శ్రీ మధులిమాయి ఉంటారు.

జనతాపార్టీలో పెద్ద సంఖ్యలో ఐయిదు మంది వచ్చి చేరుతున్నందున "అనాంధ్ర

త్రివేది, దినేశ్ సింగ్‌లకు జనతాలో ప్రవేశం లభ్యం

కాగల సూచన

శ్రీ హెచ్.ఎం. త్రివేదిని పార్టీలో చేర్చుకొంటారా అని అడుగగా, ఇంత వరకు అయనమీద ఎట్టి ఫిర్యాదు లేదని అయితే ఈ ప్రదేశ్ మన్నది జనతా పార్టీ జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరగవలసిందని అయన అన్నారు. కాంగ్రెసు పార్టీని వీడిన శ్రీ దినేశ్ సింగ్ తదితరుల గురించి అడిగినప్పుడు కూడా శ్రీ చంద్రశేఖర్ ఇదే విధంగా అన్నారు.

దామోషా పద్ధతి ప్రాతిపదికన కోరుతూ ఢిల్లి జామా మసీద్ ఇమామ్ చేసినట్టు చెబుతున్న ప్రకటన గురించి అడుగగా, తాను వ్యక్తిగతంగా ఇందుకు మాత్రప్రాయంగా వ్యతిరేకినని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు. రాష్ట్రాలలో ప్రజాస్వామ్య కాంగ్రెసు విధానాలు తలయెత్తడం గురించి అడుగగా, జాతీయ స్థాయిలో ప్రజాస్వామ్య కాంగ్రెసు జనతా పార్టీలో చేరిపోయిందనిని, దాని యీవిధ్యం కూడా రద్దు అయ్యాయని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు.

జనతా టిక్కెట్లకై కాంగ్రెసు నుంచి వచ్చి చేరిన లెజిస్లేటర్ల దరఖాస్తులు నిరాకరణ

తిరువనంతపురం, మే 9— ఇటీవలి పార్లమెంటు ఎన్నికల సమయ జనతా పార్టీలో చేరిన 23 మంది కాంగ్రెస్ లెజిస్లేటర్లు వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో జనతా టిక్కెట్లకై పెట్టుకున్న దరఖాస్తులను త్రోసి పుచ్చాలని ఒరిస్సా రాష్ట్ర జనతా పార్టీ ఎన్నికల సంఘం నిర్ణయించినట్టు ఆ సంఘం చెయిర్మన్ శ్రీ బిజూపట్నాయక్ వెల్లడించారు.

సంజయ్ విమాన చోదన ఆరోపణపై శ్రీ చెల్లప్ప దర్యాప్తు

మే 20 నాటికి నివేదిక సమర్పణ

న్యూఢిల్లి, మే 9— గత డిసెంబరులో హైదరాబాద్‌నుంచి తిరుపతికి ఇండియన్ ఎయిర్‌లైన్స్ పాసింజర్ విమానాన్ని శ్రీ సంజయ్ గాంధి స్వయంగా నడిపారన్న ఆరోపణపై విమాన సంరక్షణ విభాగం డైరెక్టరు శ్రీ వి. చెల్లప్ప దర్యాప్తు నిర్వహిస్తారు.

హైదరాబాద్‌లోని ఏరోనాటికల్ కంట్రోలర్ శ్రీ కె ఎస్. కృష్ణన్ ఈ దర్యాప్తు నిర్వహిస్తారని మే 8వ తేదీన జారీచేసిన ఉత్తర్వులు పౌర విమానయాన విభాగం డైరెక్టర్ జనరల్ ఈమేరకు నివేదించవలసి వున్నారు.

శ్రీ సంజయ్ గాంధి అనధికారికంగా విమానాన్ని నడిపిన సంఘటన నిజమైతే ఈ విషయంలో నాటి విమానంలో కిషైట్లు ఆపరేటర్, ఎరోడ్రామ్ సిబ్బంది బి.సి.ఎ. మున్నగువారు దీనిని గురించి డైరెక్టర్ జనరల్‌కు ఫిర్యాదు చేయడంలో పొందిన పైవల్యం పైన కూడా శ్రీ చెల్లప్ప దర్యాప్తు చేస్తారు. శ్రీ చెల్లప్ప తనదర్యాప్తు నివేదికను మే 20 తేదీ నాటికి సమర్పించగలరని రాష్ట్రవర్గాలు తెలియజేస్తున్నారు. మే రెండవ తేదీన తిరుపతి జారీ చేసిన విడుదల. ఈ దర్యాప్తు ఇంకా ఉన్నత స్థాయిలో జరగాలని కోరుతూ ఎలపురు పౌరవిమానయాన డైరెక్టరు జనరల్‌కు లేఖలు వ్రాశారు.

హైకమాండు ఆదేశాలకై హైదరాబాద్ వర్గాలఎదురుతెన్నులు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, మే 9— కాంగ్రెసు హైకమాండు నిర్ణయానికి కట్టుబడివుంటానని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటించడంతో రాజధానిలో రాజీనామా ఉద్రిక్తత తగ్గినట్లయింది.

శ్రీ వెంగళరావుకు వీడ్కోలు సమావేశం అవుతుందన్న మంత్రివర్గం సమావేశం రాజీనామా సమస్యను పరిశీలించలేదు.

మంత్రివర్గ సమావేశంలో దాని గురించిన ఎపాటి ప్రస్తావనమకూడాముఖ్యమంత్రి అనుమతించలేదు. తాను ప్రైవేటుగా ముఖ్యమంత్రితో మాట్లాడినప్పుడు ఆయన పైభరిని పనిగట్టిన దాదాపు మంది మంత్రులు మంత్రివర్గ సమావేశంనుంచి ఒకరకమైన ఉపశమనంతో బయటకు వచ్చారు.

ముఖ్యమంత్రిగా కొనసాగవలసిందని వచ్చిన పెద్దఎత్తు ఒత్తిడి శ్రీ వెంగళరావుపై ప్రభావం కనపరచినట్టు, ఆయన, కాంగ్రెస్ వాదులు, లెజిస్లేటర్లు. మంత్రులు తదితరుల కోరికను మన్నించారని రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు. ముఖ్యమంత్రిని కలుసుకొన్న కొంతమంది కాంగ్రెస్ వాదులు కళ్ళనీళ్ళ పర్యంతమై ఆయన పదవిలో కొనసాగాలని కోరినట్టు ముఖ్యమంత్రికి సన్నిహితవర్గాలనుంచి తెలిసింది.

రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించిన తోడనే పెక్కుచోట్లనుంచి ముఖ్యమంత్రి కార్యాలయానికి, వందిలాది లేఖలువచ్చాయి. వీటిని అందుకోవడం విచ్చిందికి సమస్యగా పరిణమించింది.

పదవిలో కొనసాగవలసిందని కోరుతూ అదిలాబాద్ జిల్లా పిర్మల్ నుంచి ఒక విద్యార్థి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు లేఖ వ్రాశారు.

రాజీనామా నిర్ణయాన్ని పునఃపరిశీలించవలసిందని మారుమూల గ్రామాలలోని సామాన్యప్రజలు కూడా ఆయనకు లేఖలు వ్రాశారు. మిత్రులు, శత్రువులు అన్న తేడా లేకుండా ఎల్లరు శ్రీ వెంగళరావు పదవిలో కొనసాగి ఈ క్లిష్టసమయంలో రాష్ట్రానికి, రాష్ట్ర పార్టీకి సేవలు చేయాలని ఆయనను కోరారు.

"మద్యపాన నిషేధం ప్రవేశ పెట్టరాదు"

నల్లగొండ జిల్లా గీత పనివారల సదస్సులో విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 9— మద్యపాన నిషేధ చట్టాన్ని ప్రవేశపెట్టరాదని, తల్లుగీత వృత్తిని పరిశ్రమగా రూపొందించాలని నల్గొండ జిల్లా గీత పనివారల సదస్సు కోరింది.

చౌటుప్పల్ గ్రామంలో నిన్న జరిగిన ఈ సదస్సుకు కానపర్తి శ్రీ నిమ్మల రాములు అధ్యక్షత వహించారు.

రాష్ట్రగీత పనివారల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. ధర్మభిక్షం ప్రసంగిస్తూ, మద్యపాన నిషేధంవల్ల రాష్ట్రంలో దాదాపు 60 లక్షలమంది గీత కార్మికులు నిరుద్యోగులవుతారని, అందువల్ల ఈ వృత్తిని శాస్త్రీయ పరిశోధనల ద్వారా పరిశ్రమగా రూపొందించాలని అన్నారు.

శ్రీ గజెల్ మల్లారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

ఈ సందర్భంగా వెయ్యి మంది గీత కార్మికులు మద్య నిషేధ చట్టాన్ని అమలు జరపవద్దని కోరుతూ ప్రదర్శన జరిపారు.

మూడు రాష్ట్రాలకు కాంగ్రెసు ఎన్నికల సంఘాల ఏర్పాటు

న్యూఢిల్లి, మే 9—మధ్యప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరిలకు కాంగ్రెస్ జాతీయ ఎన్నికల సంఘాలను పార్టీ అధ్యక్షుడు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు నియమించారు.

పంజాబ్ ఎన్నికల సంఘాన్ని కూడా పి. సి. పి. అధ్యక్షుడు శ్రీ మొహిందర్ సింగ్‌గిల్ ఆధ్వర్యాన 16 మంది సభ్యులతో పునర్వ్యవస్థీకరించారు.

బీహార్, ఒరిస్సాకు కూడా ఎన్నికల సంఘాలను ఈవారే కాంగ్రెసు అధ్యక్షుడు ప్రకటించారు.

మిగతా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో పార్టీ ఎన్నికల సంఘాలను రేపు ప్రకటించనున్నట్టు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. రాజా తెలియజేశారు.

పుదుచ్చేరిలో

పుదుచ్చేరి, మే 9— పుదుచ్చేరి అసెంబ్లీలో జూన్ 14 తేదీన ఎన్నికలు జరుగుతాయి ఈ విషయాన్ని లెఫ్టినెంట్ గవర్నరు శ్రీ వి. పి. కులకర్ణి నేడు ఇక్కడ ప్రకటించారు. ఈ మేరకు ఒక ప్రకటన పై శనివారం సంతకం చేసినట్టు ఆయన చెప్పారు. పుదుచ్చేరి అసెంబ్లీలో 30 సీట్లు ఉన్నాయి.

కావేరి బేసిన్‌లోని మొదటి బావిలో పెట్రోలు లభ్యం

న్యూఢిల్లి, మే 9— కావేరీ బేసిన్‌లో బ్యూటికోరన్ కోస్తాకు సుమారు 30 కిలోమీటర్ల దూరంలో సముద్రంలో కెనడియన్ అస్సెరా గ్రూపు త్రవ్విన మొదటి బావిలో గత రాత్రి పెట్రోలు పడింది.

తీరానికి సమీపంలోని సముద్రగర్భంలో కావేరి బేసిన్‌లో పక్షా పెట్రోలు అన్వేషణకు అస్సెరాగ్రూపు సంసిద్ధతను తెలియచేసింది. మన్నార్ సింధుశాఖ ప్రాంతంలోతన కార్యక్రమంనిర్వహణలో పెట్రోలు, సహజ వాయువుల కమిషన్‌కు 30 శాతం భాగస్వామ్యం వుంటుంది.

భారతీయ సర్వే నౌక "అన్వేషక్" విస్తృతంగా సర్వే జరిపిన తరువాత కావేరీ బేసిన్‌లో పెట్రోలు లభ్యంకాగల ప్రాంతాన్ని ఆ గ్రూపు ఎంపిక చేసింది. ఆ సమాచారాన్ని డెహ్రాడూన్‌లోని పెట్రోలు సహజవాయువుల కమిషన్ కేంద్రంలో తయారుచేశారు.

ఇందుకు అస్సెరా గ్రూపులో 24 సంవత్సరాలకు కంట్రాక్టు బదుర్చుకొన్నారు. 1975 నవంబరు ఒకటవ తేదీనుంచి ఈ కంట్రాక్టు అమలులో కివచ్చింది. అన్వేషణకు నిర్ణయించిన 26 చెల్ల చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో పెట్రోలు లభ్యం అయ్యే అవకాశాలు ఎక్కువగా వుండే ప్రాంతాన్ని ఎంపిక

కంపెనీ ఎంపికచేస్తాయని భావించారు. కంట్రాక్టు అమలులోకి వచ్చిన 18 నెలల కాలంలో వారు ఈ పని చేశారు.

పెట్రోలు కనుగొనడం ఎక్కువైన తరువాత, తన వాటాను మరి 15 శాతం పెంచుకొనే అధికారం కమిషన్‌కు వుంది. అప్పుడు మొత్తంలో 50 శాతం వాటా కమిషన్‌కు వుంటుంది.

కంట్రాక్టులో పేర్కొన్నట్టుగా అన్వేషణ కార్యక్రమాలకు అయిదువేల చదరపు కిలోమీటర్లను మాత్రమే ఇప్పుడు ఆ గ్రూపు అట్టిపెట్టుకున్నది. మూడో సంవత్సరం చివరకు అన్వేషణ ప్రాంతం 2,500 చదరపు కిలోమీటర్లకు తగ్గించడం జరుగుతుంది. ఏడు సంవత్సరాల చివరకు విదేశీ కంపెనీ ఉత్పత్తి ఉత్పత్తి ప్రాంతాలను మాత్రం పరిమితమై వుంటుంది.

ఎరువుల ఫ్యాక్టరీ గొట్టం నుంచి వెలువడిన వాయువువల్ల స్త్రీ మృతి

మరి నాలుగువందల మందికి అస్వస్థత

హైదరాబాద్, మే 9— పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు వద్దగల ఎరువుల ఫ్యాక్టరీ గొట్టంనుంచి వచ్చిన వాయువును పీల్చడంవల్ల గత శనివారంనాడు 50 సంవత్సరాల వయస్సుగల మహిళ మరణించింది. అ పు రూ దా ఒరటి మరి పోయింది దాదాపు మరి నాలుగు వందల మంది శ్వాస పీల్చడానికి ఇబ్బంది పడ్డారు. వాంతులు, తల్లు మండలు పుట్టడంతో బాధపడ్డారని ఇక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఆ సంఘటన జరిగిన వార్తలు అందగానే రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఆ ప్రాంతానికి వైద్య సహాయం పంపించారు. 368 మందికి కొవ్వూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పేషంట్లుగా చికిత్స చేశారు.

రాజమండ్రి నుంచి అందిన సమాచార వార్త ప్రకారం ఆ ఎరువుల ఫ్యాక్టరీ గొట్టం ప్రాంతంలో పడిన పిల్లలు, తోలుబొమ్మ, తళ్ళపుంజులు పుట్టడం, వాంతులు ప్రారంభం కావడంతో చెల్లా చెదురయ్యారని తెలుస్తున్నది.

ఆ సంఘటనపై దర్యాప్తు జరపవలసిందని స్థానిక పోలీసులను వెంటనే ఆదేశించారు.

విజయవాడలో తెలుగు హనుమాన్ చాలీసా పోటీలు

విజయవాడ, మే 10— ఇక్కడ పూర్ణా సంగీతపీఠంలో శ్రీ పోరంకి రామస్వామి ఆధ్వర్యంలో తెలుగు హనుమాన్ చాలీసా పోటీలు 12 వ తేదీన జరుగుతాయి.

ఈ పోటీలు శ్రీ దాసాంజనేయస్వామి వారి జయంతి సందర్భమున ఉదయం ఎనిమిది గంటలకు శ్రీ గోస్వామి తులసీదాసు విరచిత హనుమాన్ చాలీసా, హనుమాన్ చాలీసా, తెలుగుసేత సుప్రభాతములను తెలుగుసేత శ్రీ పోరుగంటి రామకృష్ణప్రసాద్ రచించినవాటిపై ఈ పోటీలు జరుగుతాయి.

అఖిలభారత ముదిరాజ్ సంఘం

హైదరాబాద్, మే 10— రాష్ట్ర శాసన సభ్యుడు శ్రీ కె. రంగారావు అధ్యక్షుడుగా 11 మంది సభ్యులుగల అఖిలభారత ముదిరాజ్ మహా సంఘం ఎర్పడ్డారు. నిన్న ఇక్కడ జరిగిన అఖిలభారత ముదిరాజ్ మహాసభ సమావేశంలో ఈ సంఘాన్ని ఎన్నుకొన్నారు. సమావేశానికి శ్రీ రంగారావు అధ్యక్షత వహించారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ పి. ఎస్. నారాయణ, సి. ఇ. ఎమిలాల్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

సంఘంలో ఇతర పదాధికారులు శ్రీ కె. ఎస్. నారాయణ (ఎం.పి) వర్కింగ్ ప్రెసిడెంటు సి. ఇ. ఎమిలాల్, కృష్ణస్వామి, యు. ఇరుకుపల్లం విశ్వనాథం ఉపాధ్యక్షులు, కె. నరసింగరావు ఎం. నరసింగరావు, ఎం. అగిడయ్య.

త్వరలో వేతనాలపై జాతీయ విధానం

న్యూఢిల్లి, మే 9— వేతనాలు, ధరలు, ఆదాయాలపై సమగ్రమైన జాతీయ విధానాన్ని సాధ్యమైనంత తొందరలో రూపొందించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నట్టు నే డిక్కడ అధికారికంగా ప్రకటించారు.

మా ధ్యా కమిషన్ నివేదిక

కేంద హోమ్ శాఖకు సమర్పణ

న్యూఢిల్లి, మే 9— కేంద్ర మాజీ మంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా మృతికి దారి తీసిన పరిస్థితులపై విచారణకు నియమించిన మాధ్యా కమిషన్ నివేదిక కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు సమర్పించినట్టు తెలుస్తున్నది.

'వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కమ్యూనిస్టులతో పొత్తు లేదు'

—మార్క్సిస్టు పార్టీ స్పష్టీకరణ

న్యూఢిల్లి, మే 9— వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీతో ఎలాంటి పొత్తు వుండదని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ పోలిట్‌బ్యూరో స్పష్టంచేసింది.

పోలిట్‌బ్యూరో నేడు చేసిన ప్రకటనలో రాష్ట్ర శాసనసభలలో గుత్తాధికారం కోసం ప్రయత్నిస్తున్న జనతా పార్టీకి వ్యతిరేకంగా రామపక్ష, ప్రజాస్వామిక పక్షాల శక్తుల ఐక్యం కావాలని కమ్యూనిస్టుపార్టీ ఇటీవల చేసిన విజ్ఞప్తిని తీవ్రంగా విమర్శించింది.

అధికారంలోకి మిలాఖత్తుఅయినదేనాలా కోరు విధానం కొనసాగించేవని పోలిట్ బ్యూరో వర్ణించింది.

లోక్‌సభ ఎన్నికల సమయంలో కొనసాగించిన పోరాటం కొనసాగింపుగా వచ్చే అసెంబ్లీ ఎన్నికలను పోలిట్ బ్యూరో అభిప్రాయ పడింది.

కాంగ్రెసు అధ్యక్షుడుగా రాజ్యాంగేతర అధికార ముఖ నామినేట్ చేసిన అభ్యర్థిని ఎన్నుకోవడం, మెజారిటీ కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడంకూడా. తిరిగి అధికారంలోకి రావడానికి కాంగ్రెసుకు అవకాశం వచ్చినప్పుడు నియంతృత్వం తిరిగి నెలకొల్పడానికి ప్రయత్నంగా తప్పిస్తున్నదని మార్క్సిస్టు పార్టీ తెలియజేసింది.

అధికార కాంగ్రెసులో విరంకుశ ధోరణులు బయలుదేరడానికి కమ్యూనిస్టుపార్టీది ప్రధాన బాధ్యతయని ఆరోపించారు.

పౌరహక్కులు ప్రజాస్వామికహక్కులు సంఘటిత పరచడానికి కాంగ్రెసుకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో మార్క్సిస్టు పార్టీతోను, ఇతర వామపక్ష, ప్రజాస్వామిక శక్తులతో కలవ వలసిందని కమ్యూనిస్టు పార్టీ సభ్యులకు, నాయకులకు మార్క్సిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది.

బీహార్ ఎన్నికలలో మార్క్సిస్టు పార్టీతో జనతా పార్టీ పొత్తు

పాట్నా, మే 9— బీహార్ శాసన సభకు జరుగనున్న ఎన్నికలలో మార్క్సిస్టు పార్టీ తోనూ మార్క్సిస్టు సమన్వయ సంఘంతోనూ రెడ్డిస్టిన్ రిలర్ నాయకత్వంలో గణ డార్కండ్ పార్టీతోనూ జనతాపార్టీ ఎన్నికల సర్దుబాటును చేసుకొంటుందని రాష్ట్ర జనతాపార్టీ ఎన్నికల సంఘం అధ్యక్షుడు శ్రీ సత్యేంద్రనారాయణ్ సిన్హా నేడు విలేకరులకు తెలియజేశారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో దేశంలో 200 సీట్లకు రిపబ్లికన్‌పార్టీ పోటీ

కాంగ్రెస్‌తో సర్దుబాట్లపై చర్చలు ప్రారంభం

న్యూఢిల్లి, మే 9— రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగే వచ్చే ఎన్నికలలో 200 సీట్లకు తమ పార్టీ పోటీచేస్తున్నట్టు భారత రిపబ్లికన్ పార్టీ (ఖోబ్రాగడే అర్ ఎస్. గవాయి వేడు వెల్లడించారు అయితే, "కాంగ్రెస్‌తో సర్దుబాటు విషయం" ఈ సంఖ్య తగ్గించవలసివచ్చినా కూడా ఆయన తెలిపారు.

సర్దుబాట్ల విషయమై కాంగ్రెస్ వారితో చర్చలు ప్రారంభమయ్యాయని నిన్న జరిగిన తన పార్టీ సమావేశం తరువాత శ్రీ సి. యమ్. అరుణాచలం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డికి, శ్రీ వై. బి. చవాన్‌కు లేఖలు వ్రాశారని శ్రీ గవాయి చెప్పారు.

కాంగ్రెస్‌లోను, తమతో ఎకీభవించిన ఇతర పార్టీలలోను ఎన్నికల పొత్తు విషయంలో మార్క్సిస్టు పార్టీకి, కేంద్ర కార్యవర్గం నేడు 6వ ఫిబ్రవరి సమావేశాలలో విస్తృత చర్చలు జరిపినట్టు అయన తెలిపారు.

"దేవాలయ భూములను సత్వరం విక్రయించాలి"

—ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 9— రాష్ట్రంలో దాదాపు 200 కోట్ల రూపాయల విలువగల భూములు, నివేశన స్థలాలు దేవాలయాల ఆధీనంలో వున్నవని, వాటిని అమ్మివేసి మొత్తాన్ని బ్యాంకులలో డిపాజిట్ చేస్తే, దానిపై వచ్చే వడ్డీతో దేవాలయాల నిర్వహణ విరాజాటంగా సాగిపోవడమే కాక, దేవాలయ ఆస్తులకు పూర్తి రక్షణ కల్పించినట్టవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖకు సూచించారు.

మారుతున్న చట్టాలలో ఎప్పుడు ఏ విధంగా జరుగుతుందో ఊహించలేమని, దేవాలయ భూములను సాగుచేసే చిన్న రైతులకు ఆ భూములను మార్కెట్ ధరలకు అమ్మివేయాలని ఈ సౌకర్యాన్ని సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయాలనే అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు.

15 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ కార్యాలయానికి నేటి సాయంత్రం యిక్కడ ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ వెంగళరావు ఈ విధంగా సూచించారు.

దేవాలయ భూములు కొన్నిచోట్లలో ఎంతో విలువగలిగి వున్నవని, కాని అటి మీద ఆదాయం మాత్రం నామమాత్రంగా వుందని అయన చెప్పారు.

సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కృష్ణస్వామి అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ దేవాలయాల హుండీలలో భక్తులు కానుకగా సమర్పించే నగదును ఎప్పటికప్పుడు అమ్మి బ్యాంకులలో డిపాజిట్ చేయాలని వాటిమీద పెట్టుబడి విధిస్తే పోరాదని, తిరుమల తిరుపతి దేవస్థానం ఒక్కటే అయిదు కోట్ల రూపాయల విలువగల బంగారాన్ని అమ్మినట్టు ముఖ్యమంత్రి తెలిపారు.

గంగా-కావేరి ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మే 9— నేటి సాయంత్రం విజయగుంట నెల్లూరు మధ్యగల ఆలూరు రోడ్డు స్టేషన్ వద్ద గంగా—కావేరీ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పినట్టు ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

మద్రాసు వైపుకు వెడుతున్న ఈ ఎక్స్‌ప్రెస్‌లోని మూడు బోగీలు పట్టాలు తప్పినట్టు. ఎవరికీ గాయాలు తగిలలేదని ఇక్కడకుఅందిన తొలివార్తలు తెలుపుతున్నాయి.

ఈ ప్రమాదం కారణంగా విజయవాడకు రైళ్ళ రాకపోకలను ఒక లైనుమీదనే నిర్వహించారు. దీనివల్ల రైళ్ళ రాకపోకలలో కొద్దిపాటి ఆలస్యం మినహా పెద్దగా అటంకం ఎర్పడలేదని అధికారులు చెప్పారు.

ఒరిస్సా జనతా పార్టీ ఎన్నికల సంఘం

సభ్యత్వానికి శ్రీ నవకృష్ణ చౌదరి తిరస్కృతి

కటక్, మే 9— ఒరిస్సా రాష్ట్ర జనతా పార్టీ ఎన్నికల సంఘంలో సభ్యుడిగా తన పేరు ప్రకటించడంపట్ల సర్వోదయ నాయకుడు శ్రీ నవకృష్ణచౌదరి ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు.

తన కిచ్చిన బాధ్యతను తాను నెరవేర్చలేనని అయన ఒక పత్రికా ప్రకటనలో స్పష్టంచేశారు.

రెండు రోజుల క్రితం తనను రాష్ట్ర జనతాపార్టీ ఎన్నికల సంఘంలో అనధికార సలహాదారుడిగా నియమిస్తున్నట్టు శ్రీ బిజూపట్నాయక్ తనకు చెప్పినవుడే ఈ విషయాన్ని చెప్పినట్టు శ్రీ చౌదరి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అయినప్పటికి, ఎన్నికల సంఘంలో తనను సభ్యుడిగా ప్రకటించారని తాను ఆ సంఘంలో సభ్యుడిగాకాని సలహాదారుడిగా కాని లేనని అయన ప్రకటనలో పేర్కొన్నారు.

త్వరలో పాఠశాలలకు వేసవికాలం సెలవులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 9— పాఠశాల విద్యాశాఖ అధికారంక్రింద వున్న పాఠశాలలను ఎప్రిల్ 28 వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీవరకు వేసవికాలం సెలవులు ఇస్తున్నట్టు రాష్ట్రంలోని పాఠశాలలకు తిరిగి జూన్ 13 వ తేదీన తెరవనున్నట్టు.

థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు ప్రాధాన్యం

కేంద్ర మంత్రి శ్రీ రామచంద్రన్ ప్రకటన

మద్రాసు, మే 9— వనరులు లభ్యం కావడంబట్టి సాధ్యమైనచోట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాలను ఎర్పాటుచేయడం ప్రభుత్వపు జాతీయ విధానమని కేంద్ర ఎనర్జీ శాఖ మంత్రి శ్రీ పి. రామచంద్రన్ నేడు చెప్పారు.

మద్రాసు రిపోర్టర్స్ గిల్డ్ సమావేశంలో ప్రసంగిస్తూ, ఆణ విద్యుత్ ఉత్పత్తి వనరులు దాదాపు అయిపోయినందున థర్మల్ విద్యుత్ ఉత్పత్తి గురించి ప్రభుత్వం ఆలోచించాలని శ్రీ రామచంద్రన్ చెప్పారు.

నైవేలీ వద్ద రెండవ గని త్రవ్వకంతో సహా కొన్ని ప్రాజెక్టులు పరిశీలనలో వున్నట్టు అయన చెప్పారు. థర్మల్, జల, అణు, సౌరశక్తులద్వారా కాలనిర్ణయంతో కూడిన కార్యక్రమంతో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని

పేద దేశాలకు సహాయం చేయడానికి 100 కోట్ల నిధి

శిఖరాగ్ర సమావేశంలో అమెరికా సుముఖత

లండన్, మే 10 — పేద దేశాలకు సహాయం చేయడానికి యిక్కడ జరుగుతున్న ఆర్థిక శిఖరాగ్ర సమావేశంలో అమెరికా అధ్యక్షుడు శ్రీ కార్టర్, ఆయన సహచరులు ఒక ఏడాది ప్రతిపాదనకు అంగీకరించారు.

ఈ ప్రతిపాదనలో ఈ క్రింది అంశాలు కూడా వున్నాయి. ఒక ప్రత్యేకనిధి బహుశా 100 కోట్ల డాలర్లను, ఏర్పాటుచేసి అతిపేద దేశాలు చెల్లించవలసిన ఋణాలపై వడ్డీకై సహాయం చేయడం పేదదేశాలు ఉత్పత్తి చేసే సరుకులు - కాఫీ, రేకు వంటివి- విషయంలో కొన్ని ఒప్పందాలను కుదుర్చుకోవడం. పేద దేశాలు తమ ఎగుమతుల ద్వారా సంపాదించే ఆదాయాన్ని స్థిరీకరించడం వున్నాయి.

పారిశ్రామిక దేశాల శిఖరాగ్రసభ ముగియబోతుండగా ఉన్న అగ్ర రాష్ట్రాలు ప్రపంచంలోని సంపన్న దేశాలపట్ల సానుభూతిని ప్రదర్శించాయి.

మద్రాసు నుంచి హాలీడే స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు

మద్రాసు, మే 10 — అల్లూరి రోడ్డు స్టేషన్ వద్ద గంగా - కావేరి ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం సంభవించిన పరిణామంగా మద్రాసు నుంచి వికింద్రాబాద్ బయలుదేరే వారి సౌకర్యార్థం హాలిడే స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు నేడు ఎనిమిది గంటలు ఆలస్యంగా బయలుదేరుతుంది.

మద్రాసులో నేటి మధ్యాహ్నం 1.20 గంటలకు బయలుదేరవలసిన రైలు నేటి రాత్రి 10.45 గంటలకు బయలుదేరుతుంది.

నిర్బంధ డిపాజిట్ పథకం రద్దుపై కార్మిక నాయకుల హర్షం

న్యూఢిల్లీ, మే 10 — ఉద్యోగుల నిర్బంధ డిపాజిట్ పథకాన్ని వెంటనే రద్దు చేసినందుకు మాజీ పార్లమెంటు సభ్యుడు, రక్షణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎం. బెనర్జీ విన్న హర్షం వెలిబుచ్చారు. ఈ చర్య ఉద్యోగులకు ఎంతో మేలుచేకూరుతుందని ఆయన పేర్కొంటూ, ప్రధానిని, ఆర్థిక మంత్రిని, ఇతర కేంద్ర మంత్రులను అభినందించారు.

శ్రీ రామానుజం హర్షం

మద్రాసు మే 10 — నిర్బంధ డిపాజిట్ పథకాన్ని రద్దు చేసినందుకు ఐ.ఎన్.టి.యు.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామానుజం తన హర్షం ప్రకటించారు.

ఇటువంటి ప్రకటన రాబోయే యింటకాలం కార్మికవర్గాలవారు ఎదురు చూస్తున్నారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వ పెడయవర్గ సంఘం అధ్యక్షుడుగా శ్రీ కె. ఎం. రసూల్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 10 — ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల, వర్క్ చార్జ్‌డ్ సిబ్బంది సంఘం అధ్యక్షుడుగా శ్రీ కె. ఎం. రసూల్ ఎన్నికైనారు.

సంఘం ఉపాధ్యక్షులుగా శ్రీ వి. సీతారామయ్య (విజయవాడ), ప్రధాన కార్యదర్శిగా శ్రీ సయ్యద్ యూసఫ్ అలీ (హైదరాబాద్) ఎన్నికైనారు. వీరు కాక ఇంకా 28 మంది సభ్యులతో కార్యనిర్వాహక వర్గం ఎన్నికైంది. ఎన్నికలు గత అయిదవ తేదీన జరిగాయి.

ఆరు రాష్ట్రాలలో తిరిగి టి.వి.

న్యూఢిల్లీ, మే 10 — ఉపగ్రహం ద్వారా టెలివిజన్ ప్రసార కార్యక్రమాలను మంగళవారం నుంచి (అనగా నేటి నుంచి) పున ప్రారంభించడంతో రాయ్ పూర్ మరియు భారతదేశపు టెలివిజన్ ప్రసారాల మ్యాపులోనికి చేరుతుంది.

పునః ప్రారంభించే ఆరు ట్రాన్స్‌మీటర్లలో రెండవది అయిన ఈ ట్రాన్స్‌మీటర్‌ను గత సంవత్సరం ఆగస్టు ఒకటవ తేదీన తొలగించడం జరిగింది. అమెరికా జాతీయ అంతరిక్ష వ్యవహారాల సంస్థతో కుదుర్చుకున్న ఒక సంవత్సరపు ఒప్పందం పూర్తవడంతో ఈ ట్రాన్స్‌మిటరీ పనిచేయడం మానివేసింది.

ఆరు రాష్ట్రాలలో టి.వి. సర్వీసులను కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అవి రాజస్థాన్‌లోని జైపూర్, మధ్య ప్రదేశ్‌లోని రాయ్‌పూర్, కర్నాటకలోని గుల్బర్గా; ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాద్, బీహార్‌లోని ముజఫర్‌పూర్; ఒరిస్సాలోని సంబల్‌పూర్.



వింత గడియారం, నిర్మాత సూర్యప్రకాశరావు

వింతగడియారం - నెమలికూత

ఇటీవల కాకినాడలో జరిగిన పారిశ్రామిక, వ్యవసాయ పరిపుష్ట ప్రదర్శనలో ప్రదర్శింపబడిన ఒక గోడ గడియారానికి ప్రత్యేకబహుమతి లభించింది. బహుమతి పొందిన ఆ గోడ గడియారం కాకినాడ ఎగ్జిబిషన్‌లో వందలాది మందిని ఆకర్షించింది. అలా అంత మంది దృష్టిని ఆకర్షించిన ఆ గడియారం క్రింది భాగంలో ఒక గాజు పెట్టెలో ఒక నెమలి వుంది. ఆ నెమలి ప్రతి అరగంటకు ఒకసారి పురివిప్పి, తలవంచి కూస్తుంది. అరగంటకైతే ఒకసారి కూస్తుంది. ఎన్ని గంటలైతే అన్ని మార్లు కూస్తుంది. అలా కూసే సమయానికి ఎగ్జిబిషన్‌లో అసంఖ్యాకంగా జనం గడియారం వద్దగుమిగూడి ఈ వింత చూచి ఆనందించేవారు. ఈ జనాన్ని అదుపులో పెట్టడం ఎగ్జిబిషన్ నిర్వాహకులకు ఒక సమస్యగా తయారయింది.

ఈ గడియారం జగత్ప్రఖ్యాతికాంచిన ఏవిదేశీ కంపెనీలో గాని, మనదేశంలో పేరుగాంచిన ఏ కంపెనీలోగాని తయారు కాలేదు. ఈ గడియారాన్ని తయారు చేసిన వ్యక్తి ఒక సామాన్య హరిజన క్రైస్తవ కుటుంబంలో పుట్టి, కొద్దిపాటి చదువు మాత్రం వున్న ఒక సన్న వయస్కుడు. అతని పేరు శ్రీ రాకే సూర్యప్రకాశరావు తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా రాయవరం గ్రామ నివాసి. వయస్సు 30 సంవత్సరాల లోపే.

పాల్లవ పారంతోనే చదువు ఆపుచేసి మెకానిజంలో ఆసక్తివున్న ప్రకాశరావు ఎనిమిదవ వద్దనూ నేర్చుకొనకుండానే గడియారాలు దాగుచేయడం మొదలు పెట్టాడు. అందులో కూడ రాణించగలననే ధీమా కలిగిన తరువాత రాయవరంలో పొంత వాచీ రిపేరుషాపు తెరిచాడు.

సాలారుజంగ్ మ్యూజియంలోని గోడ గడియారంలో ప్రతి అరగంటకు గుడిసెలోనుండి బయటకువచ్చి గంట కొడితాడని విన్న ప్రకాశరావు తాను మాత్రం అలాంటి వింత గడియారం ఎందుకు తయారు చేయకూడదు అనుకొన్నాడు. తన ఇంటిలో మూలపడివున్న జపాను మేక్ గోడగడియారం మెషీను తీసుకొని, దానితో ఒక సంవత్సరం కుస్తీ పట్టి చివరకు నెమలి గడియారం చేశాడు.

మెషీనుకు ప్రక్కనే బ్యాటరీ సహాయంతో నెమలి కూత కూసే పరికరం అమర్చారు. గడియారం క్రింభాగంలో గాజు ఎంబతతో తయారు చేసిన గదిలో దూది, పక్షి వెంట్రుకలు, సన్నని తీగల సహాయంతో తయారుచేసిన నెమలిని అమర్చారు. ప్రతి అరగంటకు గడియారంలో వున్న బజర్ కూయడం ఆద్దాగదిలో నెమలి పురివిప్పి తలదించడం ఒకేసారి జరుగుతాయి చూచేవారికి నెమలియే కూస్తున్నట్టు భ్రమ కలుగుతుంది.

ఇంతకూ ప్రకాశరావు ఇంత వరకు హైదరాబాద్ వెళ్ళనూలేదు, సాలారుజంగ్ మ్యూజియంలో గడియారం చూడనూలేదు. విన్న మాటలతో నే తన మెదడు వినియోగించి ఇలాంటి వింత గడియారం తయారు చేశాడు.

ఇంతటితో ఈ యువకుని కృషి పూర్తి కాలేదు. రైల్వే స్టేషన్లలో వచ్చే సైనల్ బిళ్ళ వేస్తే ఇదు వచ్చే యంత్రంలాగే వచ్చే సైనల్ తెలిసి గడియారం తయారుచేయడానికి ఇప్పుడు నిర్విరామంగా కృషి చేస్తున్నాడు. ఈ ప్రయత్నం ఫలిస్తే మరింకేమి చేయమన్నారో!

— శ్రీ ఎస్. వై. హుస్సేన్

ఎన్నికల వాగ్దానాల అమలు: శ్రీ వాజ్‌పాయి స్పష్టీకరణ

గ్వాలియర్, మే 10 — ప్రజలకు చేసిన ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చడానికి జనతా పార్టీ ప్రయత్నిస్తున్నదని, అతి తక్కువ కాలంలో దేశంలో స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను నెలకొల్పిందని, విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయి పేర్కొన్నారు.

ఈ నెల ఏడవ తేదీ రాత్రి పొద్దుపోయిన తరువాత జనతా పార్టీ ఏర్పాటు చేసిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో శ్రీ వాజ్‌పాయి ప్రసంగిస్తూ, ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ప్రజలకు యిప్పుడు తిరిగి లభించిందని, ఎట్టి కారణం లేకుండా ఎవరిని నిర్బంధించడం కాని, కోర్టులలో హాజరుపరచకుండా నిర్బంధించడం కాని జరగదని పేర్కొన్నారు.

దేశంలో ఇప్పుడు భయ వాతావరణం తొలగిపోయిందని, కాంగ్రెసువారు సైతం యిప్పుడు తమ నాయకత్వాన్ని విమర్శిస్తున్నారని శ్రీ వాజ్‌పాయి పేర్కొన్నారు.

భారతదేశంలో ఎన్నికల పరిణామాల ప్రపంచంలో మన దేశానికి గొప్ప కీర్తి ప్రతిష్ఠలను తెచ్చిపెట్టాయని శ్రీ వాజ్‌పాయి పేర్కొన్నారు. రామేశ్వరేపే నియోజకవర్గాన్ని అభివృద్ధిచేయడానికి కోట్లాది రూపాయలను ఖర్చుపెట్టారని, అయినప్పటికి అక్కడి ప్రజలు స్వేచ్ఛనే కోరుకున్నారని ఆయన పేర్కొన్నారు.

జనతా పార్టీ చేసిన వాగ్దానాలను పూర్తిగా నెరవేర్చడానికి కొంత వ్యవధి యివ్వాలని ఆయన కార్మికవర్గానికి విజ్ఞప్తి చేశారు.

సింథియా వ్యవహారంపై వివరణ

శ్రీ వాజ్‌పాయి విన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, జనతాపార్టీ మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో గెలిస్తే శ్రీ మాధవరావు సింధియా (ఎం. పి.)కు ముఖ్యమంత్రి పదవి ఇవ్వజూడడం జరగదని స్పష్టం చేశారు.

లోకసభ ఎన్నికలలో శ్రీ సింధియా కాంగ్రెసు మద్దతుతో ఇండిపెండెంటుగా పోటీచేసి గెలిచారు.

గంగానదీ జలాల పంపిణీపై ఇండియా, బంగ్లాదేశ్ ఉన్నతాధికారుల చర్చ

న్యూఢిల్లీ, మే 10 — ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్య గంగానది నీరు పంపిణీ విషయమై తయారైన ముసాయిదా ఒప్పందాన్ని రెండు దేశాల ఎన్నికాని కొద్దులు విన్న పరిశీలించారు.

ఈ అంశంపై రెండు దేశాల ఉపసంఘాలు తయారుచేసిన ముసాయిదా ఒప్పందాలను యిరు ప్రతినిధి వర్గాలు చర్చించాయి.

ఈ చర్చలు ఎన్నికోజులు సాగుతాయో చెప్పలేమని అయితే, ఇవ్వాళ పొద్దున ఒప్పందం కుదిరితే యిదాకే బంగ్లా ప్రతినిధివర్గం ఢాకాకు తిరిగి వెళ్ళగలదని అధికార వర్గంవారు చెబుతున్నారు.

మాజీ జనతాప్రధాని నాయకత్వాన పోయిన నెలలో ఇండియా ప్రతినిధివర్గం బంగ్లాదేశ్‌ను సందర్శించినప్పుడు రెండు దేశాల మధ్య కుదిరిన అవగాహన అవారంగా ఇప్పుడు ఢిల్లీలో చర్చలు జరుగుతున్నాయి.

రెండు దేశాల మధ్య కుదిరిన అవగాహన అవారంగా సవివరమైన ఒప్పందం కుదరగలదని అప్పుడు శ్రీ మాగ్ జీవన్‌రామ్ పేర్కొన్నారు.

పౌష్టికాహార కార్యక్రమం అమలుకై యునిసెఫ్‌తో ఒప్పందం

న్యూఢిల్లీ, మే 10 — అంతర్జాతీయ శిశు సంక్షేమ నిధి (యునిసెఫ్) సహకారంతో ఇండియాలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార కార్యక్రమాన్ని ఇంకా ఎక్కువగా అమలు జరిపేందుకు సహాయపడే ఒక ఒప్పందంపై కేంద్ర ప్రభుత్వం, అంతర్జాతీయ శిశు సంక్షేమ నిధి విన్న సంతకాలు చేశాయి.

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖలోని గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీ బి. జె. నాయుడు, "యునిసెఫ్" ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ టి. జి. దేవిస్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం ప్రకారం పౌష్టికాహార కార్యక్రమం కింద దిగుమతి అయిన సామగ్రి సరఫరా దాని యాజమాన్యాన్ని ఇకముందు వ్యవసాయ మంత్రిత్వ శాఖలో గ్రామీణాభివృద్ధి శాఖ చేపడుతుంది. ఇంతవరకు ఈ పథకం యునిసెఫ్ స్థానిక కార్యాలయం నిర్వహిస్తూ వచ్చింది.

ఒప్పందంపై సంతకాలు చేసిన అనంతరం శ్రీ దేవిస్ ఎత్తికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరంలో పౌష్టికాహార కార్యక్రమానికి "యునిసెఫ్" 26 లక్షల డాలర్ల సహాయాన్ని, వచ్చే సంవత్సరంలో 30 లక్షల డాలర్ల సహాయాన్ని సమకూర్చగలదని అశిస్తున్నట్టు చెప్పారు.

ప్రతి జిల్లాలో ప్రభుత్వ పాఠ్య పుస్తకాల డిపో

విద్యామంత్రికి విక్రేతల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు మే 10 — రవాణా తదితర ఖర్చులు పెరిగిన దృష్ట్యా జాతీయం చేయబడిన పాఠ్యపుస్తకాలపై ఇచ్చే వాణిజ్య మినహాయింపు ఇతర రాష్ట్రాలవలె 12½ శాతం నుంచి 15 శాతానికి పెంచాలని రాష్ట్ర విద్యామంత్రిని కోరుతూ అందరగారు పుస్తకాల అమ్మకం ముద్రాపకుల సంఘానికి చెందిన ఒక ప్రతినిధి వర్గం ఒక విజ్ఞాపన పత్రాన్ని విద్యాశాఖ మంత్రికి సమర్పించింది.

జాతీయం చేయబడిన పాఠ్యపుస్తకాల అమ్మకంపై 250 రూపాయలు దరావతు చెల్లించాలన్న ఎద్దతిని రద్దుచేయాలని, జాతీయం చేసిన పాఠ్యపుస్తకాల విక్రయం గురించి డీలర్లకు ఎప్పటికప్పుడు తెలియచేయాలని, ఈ విధంగా చేస్తే పుస్తకాలకై అడ్డదుతో పాటు డబ్బు, డీలర్లు ఇబ్బందులకు గురికాకుండా వుంటారని ప్రతినిధి వర్గం తెలియచేసింది.

ప్రతి జిల్లాలోను ఒక జాతీయ పాఠ్యపుస్తకాల డిపోను ఏర్పాటు చేయాలని, పుస్తకాలు లభించక విద్యార్థులు ఇబ్బందులు పడకుండా డీలర్లు అడ్డదు ఇచ్చిన అన్ని పుస్తకాలను ఒకేసారి సంపాలని విజ్ఞప్తిపత్రంలో కోరారు.

ఈ సమస్యలపై ఆ శాఖకు సంబంధించిన అధికారులతో ఈ నెల 9వ తేదీన సంప్రతించడానికి విద్యా మంత్రి అంగీకరించినట్టు ప్రతినిధివర్గం మొన్న ఒక ప్రకటనలో తెలియచేశారు.

కార్మికుల కోర్కెల సాధనకై ఎ. ఐ. టి. యు. సి. ఆందోళన

తమిళనాడులో 13వ తేదీనుంచి

మద్రాసు, మే 10 — కార్మికులకు సంబంధించిన ప్రధానంగా అరు కోర్కెల సాధనకై ఈనెల 13వ తేదీనుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు జరపడానికి అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తమిళనాడు విభాగం తీర్మానించింది. ఈ ఆందోళన నిరాహారదీక్ష, ప్రదర్శనలు, ఊరేగింపులు, పత్రికా గోష్ఠుల రూపంలో వుంటుంది.

మదురైలో మొన్న సమావేశమైన ఎ. ఐ. టి. యు. సి. రాష్ట్ర విభాగం కార్యవర్గం ఈ మేరకు ఒక తీర్మానం చేసినట్టు రాష్ట్ర విభాగం కార్యదర్శి శ్రీ ఎ. ఎమ్. గోవు విన్న ఇక్కడ విలేకరులకు ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియచెప్పింది.

నిర్బంధ డిపాజిట్ పథకాన్ని రద్దు చేయడం, కనీస బోనస్ 8.33 శాతాన్ని ప్రవేశపెట్టడం, పారిశ్రామిక తగాదాలలో పోలీసుల జోక్యం లేకుండడం, మూసివేసిన మిల్లులను, ఫ్యాక్టరీలను తిరిగి ప్రారంభించడం, ధరల అదుపు పటిష్టపర్చడం గైకొనడం, "లే ఆఫ్" చర్యలు లేకుండా చూడడం, అన్నవి అరు ప్రధాన కోర్కెలు.

ఈ ఆందోళన కార్యక్రమంలో ఈనెల 13 వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వారి గ్రామిక సంస్థల ముందు 14 గంటలపాటు నిరాహారదీక్షలు 14 వ తేదీన ప్రభుత్వ కార్యాలయాల ముందు ప్రదర్శనలు, 15 వ తేదీన ఊరేగింపులు, సమావేశాలు వుంటాయి.

ప్రభుత్వ సర్వీసులు సుంది, ప్రయివేట్ రంగం, ప్రభుత్వరంగం స్వాధీనంలోని సంస్థల నుంచి తొలగించిన వారిని, నిర్బంధంగా పదవీ విరమణ చేయించిన ఉద్యోగులను తిరిగి సర్వీసులలో చేర్చుకోవాలని కార్యవర్గం ఈ తీర్మానంలో కోరింది.

పలు రాష్ట్రాలకు చెందిన పదకొండు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, మే 10 — వివిధ రాష్ట్రాలకు చెందిన పదకొండు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదముద్ర లభించింది. వీటిలో ఆంధ్రప్రదేశ్ భిక్షక వృత్తి నిరోధక బిల్లు, గోవధ నిషేధం, జంతువధ నిరోధక బిల్లు కూడా వున్నాయి.

విద్యా పద్ధతుల మార్పులలో ఉపాధ్యాయులకు ప్రాధాన్యం

—డాక్టర్ ప్రేమ్ కృపాల్ సూచన

న్యూఢిల్లీ, మే 10 — విద్యా పద్ధతిలో ఉపాధ్యాయుని ప్రాధాన్యతను గుర్తించి, దేశంలో విద్యా విధానంలో మార్పులు తీసుకురావడంలో ఆయనకు ప్రముఖ స్థానం కల్పించాలని ప్రముఖ విద్యావేత్త డాక్టర్ ప్రేమ్‌కృపాల్ విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయులు సిద్ధం కాకపోతే, తల్లితండ్రులు ఆమోదించకపోతే, విద్యార్థులు ఆశ్రద్ధ చూపితే ఎలాంటి గణనీయమైన మార్పులు సత్ఫలితాలను ఇవ్వలేవని ఆయన చెప్పారు.

మూడు రోజుల పాటు జరిగే తల్లితండ్రులు- ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన ప్రారంభోత్సవం చేస్తూ పైవిధంగా విజ్ఞప్తి చేశారు. తొలుత నిర్వహించిన ప్రకారం కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ పి.వి. నరసింహారావు ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేయవలసివుండగా, ఆయన హాజరు కావందున డాక్టర్ ప్రేమ్‌కృపాల్ ప్రారంభోత్సవం చేశారు.

భారతీయ విద్యావిధానంపై అధికారుల, రాజకీయవేత్తల ప్రభావం కొనసాగడంతో ఉపాధ్యాయుని హోదా తగ్గిపోయిందని, తల్లితండ్రులను, విద్యార్థులను నిర్లక్ష్యం చేయడం జరిగిందని ఆయన విమర్శించారు.

విద్యావిధానంలో సమర్థవంతమైన మార్పులను తీసుకురావడానికిగాను ఈ వర్గతులను మార్చివేయడంతోపాటు ఉపాధ్యాయునికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సలహా ఇచ్చారు.

డిసౌజాను కోర్టుకు హాజరుపరచాలని ఆదేశం

న్యూఢిల్లీ, మే 10 — అధికార రహస్యాల చట్టం క్రింద శిక్ష విధించగా అందుకు వ్యతిరేకంగా అప్పీలు చేసుకున్న మాజీ డిప్యూటీ ప్రధాన సమాచార అధికారి ఎఫ్. డిసౌజాను నేడు కోర్టులో హాజరుపరచవలసిందని ఢిల్లీ హైకోర్టు విన్న ఆదేశించింది.

పెద్దాపురం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

తి. 21-5-77 తేదీ శనివారం రం 4.00ల వరకు ఈదిగువ పనులకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. అదేరోజు గం. 4.30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు విప్పబడును. టెండరు ఫారములు ఆఫీసు పనిచేయు కాలములో విక్రయించబడును. అన్ని టెండర్లకు వర్తించు షరతులు దీనికికూడా వర్తించును. వివరములు ఆఫీసునందు తెలుసుకొనవచ్చును.

పని వివరము	ఎస్టిమేటు	దరావత్తు
	రు.	రు.
1 మెకానిక్ పిల్లరుకు గోదావరి ఇసుక 30-20 గ్రేడులో సప్లయి చేయుటకు.	2500/-	125/-
2. వీధి దీపములకు వినియోగించు ఫ్లూ బల్బులు 40 W. మరియు ట్యూబులు 2'×4' సప్లయి చేయుటకుగాను.	3500/-	175/-

(సం) ఎ. సాంబశివరావు,
కమిషనరు & సెక్రటరీ ఆఫీసరు

శ్రీకాళహస్తి మునిసిపాలిటీ

స్వల్పవ్యవధి టెండరు నోటీసు

రేఫ నెం: 5565/76C3 తేది: 7-5-77

శ్రీకాళహస్తి మునిసిపాలిటీలో ఈ దిగువ తెలిపిన పనులకు మున్సిపల్ నిబంధనల కాంట్రాక్టర్లనుండి నిర్ణీత నమూనాలలో సీలువేయబడిన టెండర్లు తేది: 21-5-77 సాయంకాలము 4 గం॥ ల వరకు మున్సిపల్ కమిషనరు మరియు ప్రత్యేకాధికారిచేత గానిలేక వారిచేత అనుమతిపొందిన వారిచేతగాని స్వీకరించబడి, అదేరోజు సాయంకాలము 4.30 లకు అన్నటికి హాజరుగా వున్న టెండరుదారుల సమక్షమున కమిషనరు గారిచేత గాని లేక వారి అనుమతిపొందిన వారిచేత గాని తెరువబడును. టెండరు ఫారము రూ: 2-10 అ. మరియు డిపాజిట్టు మున్సిపల్ ఆఫీసులో తేది: 20-5-77 గం॥ 5-00 లోగా చెల్లించి ఆఫీసు నుండి పొందవచ్చును.

వరుస నెం.	పని వివరములు	ఎస్టిమేటు మొత్తము	కట్టవలసిన డిపాజిట్టు	పనిపూర్తి చేయవలసిన కాలము
		రు.	రు.	
1.	పెద్ద మసీదు వీధి B.T. రోడ్డు రిమ్యూవల్ చేయుట	20,400/-	510/-	ఒక నెల
2	ఎస్ రోడ్డు జంక్షన్ నుండి ఉప్పుపేటి వరకు గల తాలూకా ఆఫీసు రోడ్డును B.T. సర్వేసు చేయుట	26 400/-	660/-	ఒక నెల

(సం) పి. శ్రీరాములునాయుడు
కమిషనరు మరియు సెక్రటరీ ఆఫీసరు
శ్రీకాళహస్తి మునిసిపాలిటీ

గ్రామ పంచాయతీ కార్యాలయం, తాడేపల్లి

రె క. నెం. 276/77 ఎ1 **టెండరు ప్రకటన** తేది 7-5-1977

గుంటూరు జిల్లా తాడేపల్లి గ్రామ పంచాయతీకి ఈ దిగువ తెల్పిన సామానులు మరియు రిక్షాలు బండ్లకు దున్నపోతులు సప్లయి చేయుటకుగాను సీలువేసిన టెండర్లు తి 24-5-1977 సాయంత్రము 3-00 గంటలవరకు తీసికొనబడును. వదరు టెండర్లు అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును టెండరు ఫారము 15 రు. 1-00 చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు పంచాయతీ కార్యాలయము నుండి తెలుసుకొనవచ్చును.

వ నెం.	సప్లయి వివరము	చెల్లించవలసిన దరావత్తు
		రు.
1.	1977-78 సం॥ స్టేవనరి సామానులు సప్లయి చేయుట	200-00
2	1977-78 సం॥ అల్లినరి వీధి దీపముల సామానులు సప్లయిచేయుట	200-00
3.	1977-78 సం॥ కన్సరవెన్సి సామానులు సప్లయిచేయుట	200.00
4.	1977-78 సం॥ ఎంపు ఎంపు సామానులు సప్లయిచేయుట	60-00
5	1977-78 సం॥ ఎలెక్ట్రికల్ సామానులు, బల్బులు సప్లయిచేయుట	200-00
6	1977-78 సం॥ గ్రేడ్ 1 ఫినాయిలు సప్లయి చేయుట.	200.00
7.	1977-78 సం॥ మలేరియా 'బి' ఆయిలు సప్లయిచేయుట.	200.00
8.	1977-78 సం॥ రబ్బీను బిల్లకు దున్నపోతులు సప్లయిచేయుట.	20.00
9	కల్వర్టులపై వేయుటకు సిమెంటు కాంక్రీటు స్లాబులు సప్లయిచేయుట (With iron Rods)	

పొ వె మందం
సైజు 1) 4' × 2½" × 4"
2) 3½" × 2' × 4"

N.B:
అయిటెము నెం 6 7 మరియు 9 లకు ప్రభుత్వం వారిచే అనుమతి పొందిన పరములు వారు మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను

(సం) యం నాగేశ్వరరావు, బి కాం;
కార్యనిర్వాహణాధికారి తాడేపల్లి గ్రామపంచాయతి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ, నెల్లూరు సర్కిలు, నెల్లూరు.
టెలిఫోను నంబరు : 1085

చిట్ టెండరు నోటీసు నంబరు 3/77-78 తేదీ 7-5-77

సీలువేసిన టెండర్లు లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదారులు మరియు భవనముల శాఖ నెల్లూరు సర్కిలు మూపరింటెండింగు ఇంజనీరు వారిచే ఈ క్రింద ఉదహరించబడిన పనులకు ఎదురుగా చూపించిన ప్రకారము రిజిస్టరైన కంట్రాక్టర్ల నుండి తేది 27-5-77 మధ్యాహ్నము 3 గంటల వరకు (ఐ ఎస్ ఐ.) నెల్లూరులో వారి కార్యాలయమందు తీసుకొనబడును టెండర్లు అదేరోజున మధ్యాహ్నము 3-30 గంటల వరకు మూపరింటెండింగు ఇంజనీరువారిచే గాని వారిద్వారా అధికారము పొందినవారిచేగాని తెరువబడును ఆలస్యముగా చేరిన వారి టెండర్లు పరిగణింపబడవు.

టెండరు షెడ్యూలు కోరువారు పనులు ఏవిలు పనులకు పరియుగుక్లామలో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజాపనుల శాఖలో రిజిస్టరు అయినట్లు దాఖలా చూపవలెను.

వరుస నెం.	పని వివరము	ప్రథమ దరావత్తు సొమ్ము: చలానా లేక బ్యాంక్ డ్రాఫ్టు టెండరులో	ప్రథమ దరావత్తు సొమ్ము: బ్యాంక్ గ్యారంటీ అగ్రిమెంటు వ్రాయు సమయమున	పనిని పూర్తి చేయవలసిన కాలము	టెండరు షెడ్యూలు అమ్మే తేదీ	టెండరు తెరువు తేదీ	టెండరు తెరువబడు సమయము
1	2	3	4	5	6	7	8
		రు.	రు.		రు.	6 నెలలు	I నుండి 111
1.	వాసిలేటిపాడు — కామేపల్లి — కొండెపి రోడ్డు కి.మి 16.00 నుండి 24.00 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట	3,000/-	2,000/-	ఒంగోలు	103/-		
2.	వాసిలేటిపాడు — కామేపల్లి — కొండెపి రోడ్డు కి మి 24.00 నుండి 34 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట	3,900/-	2,600/-	-డిటో-	103/-	-డిటో-	-డిటో-
3.	ఒంగుటూరు- పొదిలి రోడ్డు కి.మి. 24 నుండి 40.00 వరకు ప్రత్యేక మరతులు చేయుట	6,000/-	4,000/-	-డిటో-	103/-	-డిటో-	-డిటో-
4.	ఒంగుటూరు — పొదిలి రోడ్డు కి మి. 40.00 నుండి 52.00 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట	7,500/-	5,000/-	-డిటో-	103/-	-డిటో-	-డిటో-
5.	ఒంగుటూరు- పొదిలి రోడ్డు కి. మీ. 52.00 నుండి 64.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	7,600/-	5,000/-	-డిటో-	103/-	-డిటో-	-డిటో-
6.	దొనకొండ-వెంకటాచలంపల్లి రోడ్డు కి. మీ. 0.00 నుండి 18.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	6,600/-	4,400/-	-డిటో-	103/-	-డిటో-	-డిటో-
7.	నెల్లూరు — మైపాడు రోడ్డు కి. మీ. 0.00 నుండి 19.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	3,600/-	2,400/-	-డిటో-	103/-	-డిటో-	-డిటో-
8.	పొదిలి — పమకొండ రోడ్డు కి. మీ. 92.00 నుండి 40.52 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	4,500/-	3,000/-	-డిటో-	103/-	-డిటో-	-డిటో-

టెండరు షెడ్యూలు కోరువారు షెడ్యూలు కొరకు సూపరింటెండింగు ఇంజనీరు రహదారులు మరియు భవనములు నెల్లూరు సర్కిలు వారికి 20-5-77 తేది సాయంత్రము 5 గంటల లోగా చేరునట్లు దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తులతో షెడ్యూలు ఖరీదు అవసరమైనచో సూచించిన విధముగా ఆ పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదారులు మరియు భవనముల డివిజను వారి ఖాతాకి "182 పి. రిజ్ము III అదిరీ రెమిటెన్సెస్" అడ్డుగను ఏ గవర్నమెంటు ట్రెజరీలో నైనా జమచేసిన చలానా తీసి సంపవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులయందును వాపసు ఇవ్వబడదు.

పైన ఉదహరించబడిన ప్రకారం ప్రథమ దరావత్తు సొమ్ము, పదరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రహదారుల మరియు భవనముల డివిజనువారి ఖాతాకి "182 పి. రిజ్ము III అదిరీ రెమిటెన్సెస్" లేదా "డిపాజిట్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా ఎమలు, రహదారులు మరియు భవనములశాఖ

సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

టెలిఫోను నం: 1086.

సవరణ నోటీసు నంబరు 11422/D2/76 తేదీ 5-5-77

టిట్ టెండరు నోటీసు నెంబరు 2/77-78 తేది 7-4-77నకు గాను సవరణ. పైన ఉదహరించిన టెండరునోటీసులో కనబరచిన క్రింది ఎమలకు టెండరు తీసికొనబడు గడువు తేది 11-5-77 నుండి 27-5-77 తేదీకి పొడిగించడమైనది.

1. శివే వద్దుపాపు భవనములు గూడూరులో పాలిటెక్నిక్కువద్ద కట్టుట.

టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు తేది 16-5-77 సాయంత్రం 5 గంటల వరకు సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయములో తీసికొనబడును సదరు టెండరు షెడ్యూలులు తేది 20-5-77 నుండి 23-5-77 వరకు ఆఫీసు పనిచేయు కాలపరిమితులలో సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

గమనిక: ఇతర విషయంలలో ఏలాంటి మార్పులు లేవు.

యస్. గోవిందస్వామి, సూపరింటెండింగు ఇంజనీరు.

ప్రజా ఎమలు, రహదారులు మరియు భవనములశాఖ, నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

రాజకీయాలలో పడిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ దేశావసరాలకు, ప్రాంతీయ పారిశ్రామిక అభివృద్ధికి తలపెట్టబడిందా? లేక ఒక రాజకీయ పక్షాన్ని మరొక రాజకీయపక్షం దుయ్యబట్టడానికి, దాన్ని ఒక ప్రచార సాధనంగా చేసుకోడానికి తలపెట్టబడిందా? అన్నే విషయాన్ని ఇదమిత్థంగా తెలుసుకోలేక విశాఖ ప్రాంత ప్రజలు తికమకలో పడి అందోళన చెందుతున్నారు. ఎందుకంటే, 1971 లో ప్రారంభం అయిన ఈ ఉక్కుఫ్యాక్టరీ కథ మొదటి మూడు నాలుగు సంవత్సరాలు కాంగ్రెసుపట్ల ప్రజలలో అనుకూల భావాలు కలుగడానికి, ఆ కాలంలో జరిగిన వివిధ ఎన్నికలలోను కాంగ్రెసుకు ఓట్లు పడడానికి ఉపయోగపడింది.

నాటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పునాదివేసిన ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణానికి మూడు నాలుగు సంవత్సరాలు గడిచినా ఎలాంటి స్టీలు తీసుకోకపోవడంతో కాంగ్రెసు ప్రభుత్వాన్ని దుయ్యబట్టడానికి తిరిగి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నాటి ప్రతిపక్షాలకు ప్రచార సాధనంగా ఉపయోగపడింది.

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో గత ఆరు సంవత్సరాలుగా కాంగ్రెసును తీవ్రంగా విమర్శిస్తున్న ప్రతిపక్షాలు నేడు ప్రభుత్వాన్ని దుయ్యబట్టడానికి తిరిగి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నాటి ప్రతిపక్షాలకు ప్రచార సాధనంగా ఉపయోగపడింది.

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో గత ఆరు సంవత్సరాలుగా కాంగ్రెసును తీవ్రంగా విమర్శిస్తున్న ప్రతిపక్షాలు నేడు ప్రభుత్వాన్ని దుయ్యబట్టాయి

దీంతో విశాఖ ఉక్కుఫ్యాక్టరీ కథ-తెలుగు సినిమా కథవలె-విచిత్రమైన మలుపు తిరిగింది. నిన్న మొన్నటివరకు విశాఖ ఉక్కుఫ్యాక్టరీ గురించి కాంగ్రెసును దుయ్యబట్టిన ప్రతిపక్షాలప్రతినిధి (శ్రీ విజయాపట్నాయక్) అధికారం చేపట్టగానే విశాఖ ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం గురించి పునః పరిశీలన చేయవలసి వుందని ప్రకటించారు.

ప్రతిపక్షం ప్రభుత్వపక్షం అయి ప్రభుత్వపక్షం ప్రతిపక్షం అయినవుడు ప్రతిపక్షపు చిలకపలుకులు నేర్చుకోగా, ప్రభుత్వపక్షం ప్రతిపక్షం అయినవుడు ప్రతిపక్షపు అందోళన చెందుతున్నారు. ఎందుకంటే, 1971 లో ప్రారంభం అయిన ఈ ఉక్కుఫ్యాక్టరీ కథ మొదటి మూడు నాలుగు సంవత్సరాలు కాంగ్రెసుపట్ల ప్రజలలో అనుకూల భావాలు కలుగడానికి. ఆ కాలంలో జరిగిన వివిధ ఎన్నికలలోను కాంగ్రెసుకు ఓట్లు పడడానికి ఉపయోగపడింది.

నాటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పునాదివేసిన ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణానికి మూడు నాలుగు సంవత్సరాలు గడిచినా ఎలాంటి స్టీలు తీసుకోకపోవడంతో కాంగ్రెసు ప్రభుత్వాన్ని దుయ్యబట్టడానికి తిరిగి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నాటి ప్రతిపక్షాలకు ప్రచార సాధనంగా ఉపయోగపడింది.

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో గత ఆరు సంవత్సరాలుగా కాంగ్రెసును తీవ్రంగా విమర్శిస్తున్న ప్రతిపక్షాలు నేడు ప్రభుత్వాన్ని దుయ్యబట్టడానికి తిరిగి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నాటి ప్రతిపక్షాలకు ప్రచార సాధనంగా ఉపయోగపడింది.

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో గత ఆరు సంవత్సరాలుగా కాంగ్రెసును తీవ్రంగా విమర్శిస్తున్న ప్రతిపక్షాలు నేడు ప్రభుత్వాన్ని దుయ్యబట్టడానికి తిరిగి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నాటి ప్రతిపక్షాలకు ప్రచార సాధనంగా ఉపయోగపడింది.

విపుణులచే పరిశీలింపబడి, నిపుణులచే అంగీకరింపబడిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ రాజకీయపక్షాల ప్రచార సాధనంగా తయారవడం ఆంధ్రుల దురదృష్టం. బ్రిటిష్ నిపుణుల బృందం అనేక పరిశీలనలు చేసి, విశాఖను ఎన్నిక చేశారు. బ్రిటిష్ నిపుణులు నివేదికను దస్తూరి కంపెనీ నిపుణులు హిందుస్తాన్ స్టీల్ నిపుణులు తిరిగి పరిశీలించి విశాఖపట్నాన్నే ఖాయపరచారు. అనేక స్థాయిలలో నిపుణుల పరిశీలన, అంగీకారం అయ్యాక నాటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విశాఖ ఉక్కు ఫ్యాక్టరికి శంకుస్థాపన చేశారు ఇంత తతంగం అయినా కూడా అరు సంవత్సరాలు ఫ్యాక్టరీ నిర్మాణం గురించి కిమ్మనకుండా కాంగ్రెసు ప్రభుత్వం వూరుకోవడానికి గల కారణం, ఆరు సంవత్సరాల నుంచి విశాఖ ఉక్కు కర్మాగారం సత్వరం నిర్మించాలి అంటూ ప్రధానం పొగిందిన ప్రతిపక్షం అధికారంలోకి వెళ్ళగానే విశాఖ ఉక్కు కర్మాగారం గురించి తిరిగి పునఃపరిశీలన చేయాలని ప్రకటించడం విశాఖ ప్రాంత ప్రజలను అయోమయ పరిస్థితులలో పెట్టింది.

ప్రస్తుతం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో కొన్ని నైతికపరమైన సమస్యలు ఇమిడివున్నాయి కాంగ్రెసు ప్రభుత్వం చేపట్టి తదుపరి మూలపడవేసిన ఉక్కు ఫ్యాక్టరీని సత్వరం నిర్మించాలంటూ అడిగే అధికారం కాంగ్రెసువారికి నైతికంగా లేదు. ప్రజలకు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అవసరం అని కాంగ్రెసువారు నిజంగా భావిస్తే మరి. ఈ ఆరు సంవత్సరాల నుంచి ఏమి చేస్తున్నారు?

అయితే ఈ సందర్భంలో నైతికబాధ్యత జనతాప్రభుత్వానికి కూడావుంది కాంగ్రెసువారు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు పరచలేదని నేటి ప్రభుత్వంలోని నాయకులందరు ప్రతిపక్షంలో వున్న రోజులలో ప్రచారం సాగించారు. ఈ ప్రచారంలో భాగమే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కూడా. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం సత్వరం సాగాలని తాదందరు గత కొద్ది సంవత్సరాలుగా ప్రచారం సాగిస్తూవచ్చారు. వారే నేడు ప్రభుత్వంలోకి వచ్చారు.

కనుక, ప్రతిపక్షంలో వుండి వారు చెప్పినవి, అధికార పక్షంలోకి వచ్చి అమలు పరచడం వారి నైతిక బాధ్యత.

కనుక, విశాఖ ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం కార్యక్రమం సత్వరం చేపట్టవలసిన నైతిక బాధ్యత జనతాప్రభుత్వానికి వుంది. జనతా ప్రభుత్వం వచ్చి అన్ని వ్యవహారాలూ సరిచేస్తారని ఆశిస్తున్న ప్రజలలో తిరిగి అసమానాలు రెకెత్తించడం భావ్యంకాదని జనతా ప్రభుత్వం గుర్తించాలి. విశాఖ ప్రాంత ప్రజలను మరవాలను అందోళనను తొలగించే ప్రకటన కేంద్రం సత్వరం చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి, విశాఖపట్నం

చిట్టివలస కర్మాగారం కార్మికుల వివాదం

ప్రభుత్వానికి ట్రేడ్ యూనియన్ నాయకుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 10— చిట్టివలస జనతా కర్మాగారం కార్మికుల మధ్య చెలరేగిన యూనియన్ వ్యతిరేక ధోరణులను వెంటనే అరికట్టి, పారిశ్రామిక శాంతి నెలకొల్పాలని రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి కార్మిక మంత్రికి, కార్మిక శాఖకు విజ్ఞప్తిచేసింది.

ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వి. ఎస్. శర్మ నిన్న ఒక పత్రికా ప్రకటన చేస్తూ, చిట్టివలస జనతా కర్మాగారంలో ఐ ఎన్ టి యు సి కి చెందిన కార్మికులపై అమాయికత్వాలు అరికే దౌర్జన్య శకుంతలు అదుపులోకి తీసుకోవాలని, గుర్తింపు పొందిన యూనియన్ నిబంధనపై సమ్మె చేస్తున్న కార్మికులపై ఈ శక్తులు దాడిచేసిన పెక్కు సందర్భాలు జరిగాయని, ఈ విషయంలో పోలీసులు ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నట్టు ఆయన తెలిపారు.

క్రామికవర్గం ప్రయోజనాల దృష్ట్యా, కార్మికులు తమ కార్యకలాపాలను యథావిధిగా నిర్వర్తించేందుకు వీలుగా పోలీసులు వెంటనే జోక్యంచేసుకుని దౌర్జన్యాలకు పాల్పడుతున్నవారిపై అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయంలో యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించడంలేదని ఆ ప్రకటనలో ఆరోపించారు

సి.డి.ఎస్. ఆర్డినెన్సుపై ఏ. ఐ. టి. యు. సి. అసంతృప్తి

మద్రాసు, మే 10 — నిర్బంధ డిపాజిట్ పథకాన్ని రద్దుచేస్తూ నిన్న ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సును ఎ ఐ టి యు సి. తమిళనాడు విభాగం విరాళానికంగా అభివర్ణించింది.

అసలు చట్టంలో వచ్చే నెల నుంచి ఈ పథకం రద్దవుతుంది కాగా ఈ ఆర్డినెన్సును ఒక నెల ముందు మాత్రమే జారీ చేశారని. అసలు చట్టం ప్రకారం మొత్తం డిపాజిట్ చేసిన దాంట్లో అయిదవ వంతు అంటే 900కోట్ల రూపాయలు జాలైలో తిరిగి చెల్లింపవలసి వుండగా, ఈ ఆర్డినెన్సు ప్రకారం దానికి ఉద్యోగుల ప్రాపిడెంటు ఫండు అకౌంటులో కలిసిపోవడం ప్రధానకార్యదర్శులు శ్రీ తంగమణి శ్రీ ఎ. ఎం. గోపు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రస్తుత ప్రభుత్వ ధోరణులు పూర్వపు ప్రభుత్వపు ధోరణులలాగే వున్నాయని. దీని వల్ల కార్మికవర్గానికి ప్రయోజనమేమీ వుండదని వారు ఆ ప్రకటనలో తెలియజేశారు.

కేరళ తోషిలాలీ సంఘం

కోజికోడ్ మే 10 — నిర్బంధ పొదుపు పథకాన్ని ఉపసంహరించినందుకు కేంద్ర ప్రభుత్వాన్ని కేరళ రాష్ట్ర స్వతంత్ర తోషిలాలీ సంఘం అభినందించింది.

మున్సిపల్ లీగుకు అనుబంధ విభాగమైన ఈ సంఘం నిన్న జరిపిన సమావేశంలో ఒక తీర్మానం ఆమోదిస్తూ నిర్బంధ పొదుపు పథకం కిందట సొమ్మును కార్మికులకు తిరిగి ఇవ్వాలని కోరారు.

తమిళనాడు ఎన్.జి.వో.ల హర్షం

మద్రాసు, మే 10 — నిర్బంధ పొదుపు పథకాన్ని ఉపసంహరిస్తూ కేంద్రం జారీచేసిన ఆర్డినెన్సువల్ల తమిళనాడు ఎన్.జి.ఓ.ల సంఘం నిన్న హర్షం ప్రకటించింది.

అఖిల భారత సోషలిస్టు పార్టీకి మద్దతు: బి. పి. సింగ్ విజ్ఞప్తి

పాట్నా, మే 10 — ప్రస్తుత రాజకీయ దోరణి పట్ల అసంతృప్తి చెందిన రాజకీయ శక్తులన్నీ ఏకమై అఖిల భారత సోషలిస్ట్ పార్టీతో చేతులు కలిపి కేంద్రంలో అధికార పక్షమైన జనతా పార్టీకి ప్రత్యామ్నాయంగా జాతీయ సోషలిస్ట్ పార్టీని ఏర్పాటు చేయాలని ఇటీవలే ఏర్పడిన అఖిల భారత సోషలిస్ట్ పార్టీ అధ్యక్షుడు శ్రీ భోలా ప్రసాద్‌సింగ్ విజ్ఞప్తి చేశారు.

లక్నోకు బయలుదేరే వేడుతూ ఇక్కడ పత్రికా ప్రతినిధులతో శ్రీ భోలా ప్రసాద్ సింగ్ ముచ్చటించారు.

గాంధేయవాదాన్ని అనుసరిస్తున్నామని చెప్పుకుంటున్న జనతా పార్టీ సోషలిస్టులకు అంత సులభదమైనదికాదని శ్రీసింగ్ పేర్కొన్నారు.

కాంగ్రెసు పార్టీని గురించి ఆయన ప్రస్తావిస్తూ "అది పూర్తిగా చచ్చిపోయింది అని అభివర్ణించారు.

జనతా పార్టీ టిక్కెట్లపై పడుతున్న హడావిడి కాంగ్రెస్ పార్టీ నుంచి మూకుమ్మడి రాజీనామాలు చూస్తుంటే ఇది 1971 నాటి పరిస్థితికి పూర్తిగా విరుద్ధంగా వున్నదని ఆయన అన్నారు అన్యాయ శ్రీమతి ఇందిరాగాంధి పార్టికి పూర్తి మెజారిటీ లభ్యమవడం, ప్రతిపక్షాలు పూర్తిగా తుడిచి పెట్టుకపోవడం, వంటివన్నీ తుదకు దేశంలో చీకటి రోజులుగా మిగిలిపోయాయని శ్రీ సింగ్ వివరించారు.

దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే అధికార పార్టీకి ప్రత్యామ్నాయంగా పటిష్ఠమైనపార్టీ వుండడం ఎంతైనా అవసరమని ఆయన ఉద్ఘాటించారు.

కాంగ్రెసుపార్టీకాని, కాంగ్రెస్. ఐ.పి ఐ పొత్తుకాని అధికార పార్టీకి ప్రత్యామ్నాయం కాదోవని శ్రీ సింగ్ వెల్లడించారు.

విక్టర్ పాపులర్ పోటీ

తప్పక బహుమతి గెలుపొందగలరు. ఎంట్రీ ఫీజు లేదు.

ఉదాహరణకు మొత్తం: 46

11	4	15	16
14	10	6	17
9	18	18	6
12	19	8	7

మొదటి బహుమతి: (1) రాజదూత్ మోటార్ సైకిల్ లేదా బెలిజిన్; రెండవబహుమతి: ఒకటి ఖరీదైన టేప్‌రికార్డర్; మూడవ బహుమతి: జపాన్ మోడల్ 4-బ్యాండ్ వేవర్ల్ ట్రాన్సిస్టర్ ధర రు 270/- లో సగం ధర; ప్రమోటర్ల తీర్మానము ధాయమైనది.

ఉదాహరణలో చూపబడిన విధంగా తెల్లకాగితంపై పదహారు భాగాలు గదులను తయారుచేసి 5 నుండి 20 వరకు 1 లు అంకెలను నింపుగా, అడ్డంగా, అయిదూరంగా ఎటుకూడినా మొత్తం 60 వచ్చునట్లు అమర్చాలి. గెలుపొందినవారు ఆయా బహుమతులకు పోస్టేజి, ప్యాకింగు మరియు లైసెన్సు ఫీజులు మొదలగునవి చెల్లించాలి. వరితంకొరకు 45 పైసల స్టాంపులు పంపాలి. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో వుండాలి. మా కార్యాలయమునకు మొట్టమొదటగా చేరిన ఎంట్రీకి రు. 101/- లు స్పెషల్ బహుమతిగా ఇవ్వబడును.

క్లోజింగు తేది 20-5-1977 వరితం తేది: 21-5-77

MANJIT TRADERS (21) NEW SEELAMPUR Delhi-110153

అవసరమైన సందర్భాలలో ప్రభుత్వ ఖర్చుపై కుటుంబ నియంత్రణ ఉపసంహరణ చికిత్స

—రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ఆరోగ్య శాఖ ఆదేశం

న్యూఢిల్లీ, మే 10 — కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేసినవారికి అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత డబ్బు ఖర్చుపెట్టి అయినాసరే అత్యుత్తమ వైద్యాలయాలలో కుటుంబ నియంత్రణ ఉపసంహరణ చికిత్స చేయించాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

కుటుంబ నియంత్రణ ఆపరేషన్ తరువాత కొందరు కొన్ని సమస్యల కారణంగా తప్పనిసరిగా ఉపసంహరణ ఆపరేషన్‌లు చేయించుకోవలసిన పరిస్థితి వుండవచ్చునని. ఇటువంటి సందర్భాలలో రాష్ట్రప్రభుత్వాలు పాముతూతితోను, చురుకుగాను తర్కులతీసుకొనాలని కేంద్రం నిన్న రాష్ట్ర ప్రభుత్వాలకు [illegible] లేఖలో కోరింది.

[illegible] వ్యక్తులకు ఇటువంటి ఉపసంహరణ చికిత్స ఎంత ఖర్చులో నైనా సరే రాష్ట్రప్రభుత్వాలే చేయించాలని కేంద్ర ఆరోగ్య శాఖ ఆదేశించింది.

కుటుంబ నియంత్రణ ఆపరేషన్ జరిగిన వ్యక్తి మరణించిన సందర్భాలలో ఆ వ్యక్తి బంధువులకు 5000 రూపాయల పరిహారం చెల్లించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి జాప్యం చేయరాదని కూడా కేంద్రం ఆదేశించింది.

ఆత్యయిక పరిస్థితిలో అత్యాచారాల బాధ్యులకు దండన అవసరం

కేరళ పి. సి. సి. అభిప్రాయం

తిరువనంతపురం, మే 10— నిన్న జరిగిన కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం ఆత్యయిక పరిస్థితి కాలంలో ఈ రాష్ట్రంలో ఎవైనా అత్యాచారాలు జరిగినట్లు రుజువైతే వాటికి బాధ్యులైన వారు ఎవరో వారైనా, వారిని తగు విధంగా శిక్షించడం అవసరం అని. దానివల్ల ప్రభుత్వం పట్ల ప్రజలలో విశ్వాసం ఏర్పడడానికి వీలుకలుగుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది.

నిన్న ఇక్కడికి 16 కిలోమీటర్లదూరాన వున్న ఆదువిక్కరలో జరిగిన కేరళ పి. సి. సి. కార్యవర్గం సమావేశానికి శ్రీ ఎస్. వరదరాజన్ అధ్యక్షత వహించారు.

సమావేశానికి హాజరైనవారిలో కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఎ. కె ఆంథోని మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె కరుణాకరన్ కలరు

"హౌస్ సర్జన్‌లకు స్టయిపెండ్ మొత్తాన్ని హెచ్చించాలి"

రాష్ట్ర సంఘం విజ్ఞప్తి

గుంటూరు, మే 10 — రాష్ట్ర హౌస్ సర్జన్‌ల సంఘం కార్యకర్తలు మొన్న ఇక్కడ సమావేశమైనారు. విరుద్యోగం, పి. జి సీట్లు, స్టయిపండ్ హెచ్చింపు సమస్యల గురించి వారు చర్చించారు

ప్రతి మెడికల్ కాలేజీలోను పట్టభద్రులుగా వుండే పి. జి సీట్లను ఎన్నిండుకు పెంచాలని వారు కోరారు.

జీవన వ్యయంలో పెరుగుదలకు తగినట్టుగా స్టయిపండ్ మొత్తాన్ని హెచ్చించాలని కూడా వారు విజ్ఞప్తి చేశారు ప్రతి సంవత్సరం అదనంగా వెయ్యి కొత్త ఉద్యోగాలను సృష్టించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

తమ కోరికలను రాష్ట్రప్రభుత్వానికి నివేదించడానికి హౌస్‌సర్జన్‌ల సంఘం నిర్ణయించింది.

నిజామాబాద్‌లో పెనుగాలులు

చెట్లు పడిపోయిన ఫలితంగా రాకపోకలకు ఆటంకం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాద్, మే 10 — నిజామాబాద్ పట్టణంలోను, దాని చుట్టుప్రక్కల ప్రాంతంలోను నిన్న పెనుగాలులు వీచాయి. ఈ గాలి సందర్భంగా ఒక పెద్దచెట్టు పడడంవల్ల ఒక వృద్ధ శ్రీ మరణించింది

ఈ గాలులవల్ల కొన్నివందల పూరిపాకలు కూలిపోయాయి. పెక్కు చెట్లు కూలిపోయిన ఫలితంగా రోడ్లపై రాకపోకలకు అంతరాయం కలిగింది. కొన్నిగంటల పాటు విద్యుచ్ఛక్తి ప్రసారానికి అంతరాయం కలిగింది.

ఇళ్ళుపడిపోవడంవల్ల అడుగురు గాయపడ్డారు. వారు రిక్షాలకు నష్టం వాటిల్లింది.

అశంపట్టం గ్రామం సమీపంలో పిడుగుపాటుకు రెండు ఎద్దు చనిపోయాయి.

గంగా-కావేరి రైలు ప్రమాదం వివరాలు

నెల్లూరుజిల్లా కలెక్టర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, మే 10—గంగా-కావేరి ఎక్స్‌ప్రెస్ నిన్న సాయంత్రం 6-60 గంటలకు అలూరురోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో ఇంజన్ నాలుగు బోగీలు పట్టాలు తప్పాయి. కాని ప్రయాణీకులకు ఎవ్వరికి గాయాలు తగలలేదు.

మిగతా పది పెట్టెలు మాత్రం ప్రమాదానికి గురికాలేదు ఈ పెట్టెలను డీసెల్ ఇంజన్‌కు తగిలించి విజయవాడకు నేటి తెల్లవారుఝామున తీసుకువెళ్ళారు

ఈ వార్త తెలియగానే జిల్లా కలెక్టరు శ్రీ పి అర్జునరావు, జిల్లారెవిన్యూ అధికారి శ్రీ జి. ఇంద్రసింగ్, పోలీస్ సూపరింటెండెంటు శ్రీ జసపాల్‌సింగ్ ప్రమాద స్థలానికి వెళ్ళి తక్షణ సహాయ కార్యక్రమాలను చేపట్టారు.

ప్రయాణీకులకు భోజనానికి అవసరమైన ఏర్పాట్లను చేయడంతోపాటు విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి మూడు వందల ఆహార పొట్లాలను తీసుకువచ్చి ప్రయాణీకులకు అందించారు.

నేటి ఉదయం జిల్లా కలెక్టరు శ్రీ అర్జునరావు ఇక్కడకు తిరిగి వచ్చిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, ఎక్స్‌ప్రెస్ డ్రైవరు సమయస్ఫూర్తిగా వ్యవహరించడం వల్ల పెద్ద ప్రమాదం నివారణ అయిందని అన్నారు.

డ్రైవరు బ్రేకు వేయడంతో రెండు వర్తాంగులు దూరం స్లీపర్లుమీద రైలు దేకి పైదేరు రైలు బ్రిడ్జికి 60 అడుగుల దూరంలో ఆగిపోయాయని అన్నారు. రైలు కనుక ముందుకు వెళ్ళి వుంటే గొప్ప ప్రమాదం జరిగివుండేదని ఆయన అన్నారు.

యువజన కాంగ్రెసు నాయకుని రాజీనామా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, మే 10 — కొత్తగూడెం పట్టణ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది శ్రీ పాలకొమ్ము కాశిరెడ్డి తన పదవికి, కాంగ్రెసు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.

కొత్తగూడెం పట్టణ యువజనకాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ జె. జానకిరెడ్డి, కొన్ని వేల మంది యువజనకాంగ్రెసు సభ్యులతో కలసి శ్రీ కాశిరెడ్డి జనతా పార్టీ సభ్యత్వం కోసం దరఖాస్తు పెట్టుకున్నారు.

నిరుద్యోగుల రిలే నిరాహారదీక్ష

నిరుద్యోగుల సంఘం, బార్డ్రయిజర్స్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యాన గత 20 రోజులుగా ఇక్కడ నిరాహారదీక్షలు జరుగుతున్నాయి

నిన్న అయిదుగురు బాలికలు— స్వయంవరాణి రవి కుమారి, మంజుశ్రీ లలిత, లీలారాణి ఈ నిరాహారదీక్షలో పాల్గొన్నారు

అగ్నిప్రమాదంలో యువకుని మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాద్, మే 10 — ఆత్మకూరు జాలూకా బుధావన్‌పూరిలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో శరీరం కాలడంవల్ల ఒకరు మరణించారు. అతని అన్నకుకూడా శరీరం కాలింది. అతను ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సుమారు 20 వేల రూపాయల మేరకు ఆస్తి నష్టం సంభవించింది.

"మరొక పార్టీలో చేరబోవడం లేదు"

కాంగ్రెసుకు రాజీనామా చేసిన గుంటూరు ప్రముఖుల ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, మే 10— తాము కాని, తమ అనుచరులు కాని ప్రస్తుతం జనతా పార్టీలో చేరబోవడంలేదని. మరొక పార్టీలో చేరడానికి తాము కాంగ్రెసు పార్టికి రాజీనామాచేయలేదని ఇటీవల కాంగ్రెసు పార్టికి రాజీనామాచేసిన గుంటూరు జిల్లా ప్రముఖుల తరపు వ్యవసాయమార్కెట్ కమిటీచైర్మన్ శ్రీసక్కొత్తి రామయ్య నే దొర ప్రకటనలో స్పష్టం చేశారు.

కాంగ్రెసుపార్టీ నాయకత్వంపట్ల తమకు గల అసంతృప్తి కారణంగా తాము ఆ పార్టికి రాజీనామా చేశామని. ప్రస్తుతం తాము "ఇండిపెండెంట్"గా వుండగలమని ఆయన ఆప్రకటనలో పేర్కొన్నారు.

కేంద్ర మాజీమంత్రి శ్రీ కొత్తి రమారామయ్య నాయకత్వం క్రింద తాము వుండగలమని శ్రీ సక్కొత్తిరామయ్య తన ప్రకటనలో పేర్కొన్నారు.

హెవీ ఇంజనీరింగ్ ప్రాజెక్టు పురోగతిపై డైరెక్టరు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మే 10 — హెవీ ఇంజనీరింగు ప్రాజెక్టు ఏర్పాటు చేసే స్థలం గురించి ఈ నెల 21 న జరిగే డైరెక్టరుల బోర్డు సమావేశంలో ఒక నిర్ణయం గైకొంటారని శ్రీ దలసాని దత్ చెప్పారు

డైరెక్టర్లలో ఒకరియిన శ్రీ దత్ జనతా పార్టీ చేస్తున్న ఆందోళనను పురస్కరించుకుని ప్రాజెక్టు ఏర్పాటు గురించి విలేకరులకు వివరించారు. రాయపాటి గన్నవరం ప్రాంతాలు రెండు ఎరిశలలో వున్నాయని ఆయన చెప్పారు.

ప్రాజెక్టుకొరకు సేకరించిన దనం గురించి ఎట్టి అపోహలకు ఆస్కారంలేదని ఆయన తెలిపారు. ప్రజల నుంచి వాటాదనంగా సేకరించిన 204 లక్షల రూపాయలలో 201లక్షల రూపాయలను బ్యాంకులలో ఫిక్స్‌డ్ డిపాజిట్‌లలో వుంచడం జరిగింది. మూడు లక్షల రూపాయలను కరెంట్ అకౌంట్‌లో వేశారని శ్రీ దత్ చెప్పారు. కంపెనీ రిజిస్ట్రేషన్. నిమిత్తం ప్రింటింగ్ మున్నగు వాటికి 1.77 లక్షల రూపాయలు ఇప్పటివరకు ఇచ్చు అయిందని. అనధికార డైరెక్టరు ఎవరూ కూడా ఎట్టి అలవెన్సు తీసుకోవడం లేదని ఆయన వివరించారు

సేకరించిన వాటాధనానికి అనుగుణంగా ఇప్పటికే వాటాదారులకు 46 వేల దరఖాస్తులు పంపడం జరిగింది. అవి తిరిగి చేరగానే షేర్ సర్టిఫికెట్లు జారీచేయడం జరుగుతుందని శ్రీ దత్ చెప్పారు. చెల్లించిన ధనానికి ఎవరికైనా రసీదులు అందకపోతే కంపెనీకి వ్రాయవచ్చునని ఆయన సూచించారు.

కంపెనీ కార్యాలయాన్ని ఇటీవల హైదరాబాదులో ప్రారంభించడం జరిగిందని యామమాత్రపు సిబ్బందితో ఆఫీసు నడిచేస్తున్నదని ఆయన తెలిపారు. ప్రాజెక్టు నివేదికను కేంద్రం అనుమతి కొరకు పంపడం జరిగినట్టు ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా ఎమలు, రహదారులు మరియు భవనములశాఖ

సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

టెలిఫోను నం: 1086.

సవరణ నోటీసు నంబరు 11422/D2/76 తేదీ 5-5-77

టిట్ టెండరు నోటీసు నెంబరు 2/77-78 తేది 7-4-77నకు గాను సవరణ. పైన ఉదహరించిన టెండరునోటీసులో కనబరచిన క్రింది ఎమలకు టెండరు తీసికొనబడు గడువు తేది 11-5-77 నుండి 27-5-77 తేదీకి పొడిగించడమైనది.

1. శివే వద్దుపాపు భవనములు గూడూరులో పాలిటెక్నిక్కువద్ద కట్టుట.

టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు తేది 16-5-77 సాయంత్రం 5 గంటల వరకు సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయములో తీసికొనబడును సదరు టెండరు షెడ్యూలులు తేది 20-5-77 నుండి 23-5-77 వరకు ఆఫీసు పనిచేయు కాలపరిమితులలో సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

గమనిక: ఇతర విషయంలలో ఏలాంటి మార్పులు లేవు.

యస్. గోవిందస్వామి, సూపరింటెండింగు ఇంజనీరు.

ప్రజా ఎమలు, రహదారులు మరియు భవనములశాఖ, నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

వర్గీకృత ప్రకటనలు

కావలెను

మా కార్పెట్లు, బెడ్-షీట్లు మరియు టవల్స్‌కు ఆర్డర్లుతెచ్చుటకు ఏజెంట్లు కావలెను మంచి కమిషన్ - సంవత్సరమునకు ఆకర్షణీయమైన బోనసు ఉచిత కాంటిన్సు ఇవ్వబడ్డాయి: దిగువవారికి దరఖాస్తు చేయండి.

Sivakumar Industrials P.B.No.38, Bhavani-638301

ఎడ్యుక

ఆకాశవాణి

గురువారం, మే 12

విజయవాడ

ఉ॥ 6-55 జిల్లా సమాచార లేఖ. 7-15 లలిత సంగీతం. 7-30 సంగీత శిక్షణ (జూనియర్లకు). 7-45 చిత్రతరంగిణి. మ॥ 11-45 చిత్రతరంగిణి. 1-10 చిత్రతరంగిణి. 2-10 మదురై మణి అయ్యర్, గానం, సా॥ 5-15 లలిత సంగీతం. 6-30 సినిమా పాటలు. 8-00 నాటిక. 8-15 యువవాణి. 9-30 జాతీయ రూపకం. 10-00 ముస్తాక్ హుస్సేన్ ఖాన్, గానం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 6-50 మహబూబ్‌నగర్ జిల్లా సమాచార లేఖ. 7-15 లలిత సంగీతం. 7-30 చిత్రసీమ, 8-30 రామనాథ్‌కృష్ణన్: గానం. మ॥ 11-45 చిత్రసీమ. 1-00 చిత్రసీమ. 2-10 వంగీత సుధ, సా॥ 8-00 అప్రయోజకుడు—నాటిక రచన మల్లిక్. 8-15 కళాప్రవంతి. 8-45 జానపదగేయాలు. 9-30 జాతీయ రూపకం.

హైదరాబాద్—బి

ఉ॥ 9-05 చందా హుస్సేన్: పాటలు. మ॥ 2-30 శాస్త్రీయ సంగీత. 2-50మగమ్ సంగీత. రా॥ 9.00 చందా హుస్సేన్: పాటలు.

యువవాణి ఉ॥ 7-10 కర్ణాటక సంగీతం కె. జ్యోత్స్న కుమారి: వీణ. 7-55 రేడియో కళాశాల చిత్రసీమ. 7-05 పల్లె పట్టు.

విశాఖపట్టణం

ఉ॥ 7-45 ఆరాధన. మ॥ 12-05 మధుమంజరి. 1-10 అన్నమాచార్య కీర్తనలు తిరుపతి రామానుజమూరి. సా॥ 6-45 త్రిరంగం గోపాలరత్నం: గానం. 8-00 నాటిక. 8-30 వజ్రమాలిక. 9-30 వందేమాతరం—జాతీయ రూపకం.

కడప

ఉ॥ 7-30 కర్ణాటక సంగీతం: ఎస్. రమణి: వేణువు. 8-30 చిత్రమంజరి. మ॥ 12-05 సంగీతామృతం. 1-00 చిత్రహరి. సా॥ 6-15 మధురస్మృతి. 8-15 మనుమల పేట్లు—ప్రో॥ జి. ఎస్. రెడ్డి: ప్రవచనం. 8-30 చిత్రసీమ. 9-30 వందేమాతరం—రూపకం.

ప్రకాశమైన బిల్ సర్

ఇండస్ట్రియల్ రిసెర్చికార్పొరేషన్
మదరాసు-600 041
బంగళూరు-560 003

ADWAVE/IRC/373 TEL

రు. 10000 00/-లు విలువగల బహుమతులు గెలవండి—ఎంట్రీఫీజు లేదు

సహాయమునకు 68 మొదటిబహుమతి: 1. టెలివిజన్ సెట్ లేక రు. మొత్తముగల నమూనా. 3000.00/- నగదు. 2వ బహుమతి: (1) టేప్‌రికార్డరు లేక రేడియోగ్రాం. 3వ కన్సోలేషన్ బహుమతి: 200 లేక అపైన 4 బ్యాండ్ మూవర్ మోడల్ ట్రాన్సిస్టర్స్ సెట్‌దర రు.270/-లో నగం ధర. ప్రమోటర్ల నిర్ణయం జయమైనది. తెల్లకాగితంపై పదహారు భాగీగదులను నమూనాలో ఉన్న విధంగా తయారుచేసి 0 (తొమ్మిది) మండి 24 (ఇరువదినాలుగు) వరకు గల అంకెలను ఒకేసారి ఉపయోగించి విలువుగా అడ్డంగా అయిమూలగా ఎటు కూడినా మొత్తం 66 (అరవై ఆరు) వచ్చునట్లు అమర్చాలి. పలితాలు ప్రకటించబడిన వెంటనే బహుమతి గెలిచినవారు ఆయా బహుమతులకు పోస్టేజ్, ప్యాకింగ్ ఫీజులు చెల్లించుటకు తెలియజేయబడును. ఎంట్రీలు హిందీ, లేదా ఇంగ్లీషులో పంపండి. ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. అన్ని విచారణలు ఢిల్లీ కోర్టులోనే మొట్టమొదటిగా చేరిన ఎంట్రీకు ప్రత్యేక బహుమతిగా రు 101 లు నగదుగా ఇవ్వబడును.

7	22	19	10
17	12	13	16
14	15	18	11
20	9	8	21

ముగింపు తేదీ: 23-5-77

ROXY AGENCIES Geeta Colony, Delhi-110031.

అధికారిచే టెలిగామ్ అందజేత

కొట్టాయం, మే 10 — టెలికమ్యూనికేషన్స్ కేరళ విభాగం జనరల్ మేనేజర్ శ్రీ కె.వి. శ్రీనివాసన్ మొన్న ఒక టెలిగ్రామును తానే స్వయంగా తీసుకువెళ్ళి దాని సొంత దాదులకు అందజేశారు.

శ్రీ శ్రీనివాసన్ తనకి విమిత్తం ఇక్కడకువచ్చారు. మొన్నటిదివారం కావడం వల్ల ఆయన తపాలా కార్యాలయానికి వంచకుండా వున్న ఒక టెలిగ్రాంను శ్రీ శ్రీనివాసన్ చూశారు. టెలిగ్రాంలోనివార్త అతి ముఖ్యమైనదని శ్రీ శ్రీ నివాసన్ తెలుసుకుని దానిని స్వయంగా అందజేశారు. మొన్న ఆ టెలిగ్రామ్ చేరకుండావుంటే దాని సొంత దాదులు చాలా ఇబ్బందులకు గురై వుండేవారని కమ్యూనికేషన్స్ అధికారులు చెప్పడించారు.

కాశ్మీర్ మాజీ మంత్రి కాంగ్రెసుకు రాజీనామా

శ్రీనగర్, మే10—కాశ్మీర్ మాజీమంత్రి, పి.సి.సి. కార్యవర్గ సభ్యుడు శ్రీ చౌద్రీ మహ్మద్ షఫీ (ఎం.ఎల్.సి.) మన్న కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. జనతా పార్టీలో చేరాలని నిర్ణయించుకొన్నట్టు ఆయన ప్రకటించారు.

తనతోపాటు రాష్ట్రంలోని కుకర్‌నాగ్ సమితి, ఇంకా సమితులకుచెందిన మరుగు 800 మంది కాంగ్రెసు కార్యకర్తలు కూడా కాంగ్రెసుకు రాజీనామాచేసి, జనతాపార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్టు ఆయన చెప్పారు.

మీడియం ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు ఆరోగ్యం మెరుగుదల

హైదరాబాద్, మే10—మొన్న వ్యాక్సెట్ ఎల్లి వద్ద జరిగిన కారు ప్రమాదంలో గాయపడిన మీడియం ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ రాజారావు ఉస్మానియా ఆస్పత్రిలో కోలుకొంటున్నారు. ఆయన కు తుంటి ఎముక తొలగింది. దానిని తిరిగి యథాస్థానంలో వుంచి చికిత్స చేస్తున్నట్టు ఆస్పత్రి సూపరింటెండెంట్ తెలియచేశారు. శ్రీ రాజారావును నల్గొండ ఆస్పత్రి తీసుకొని వచ్చారు. ఈ ప్రమాదంలో ఆయన భార్య, కారు డ్రైవరు మరణించిన విషయం పాఠకులకు విదితమే.

పూర్వ ప్రభుత్వపు అవకతవకల దిద్దుబాటుకు తగిన వ్యవధి

ప్రజలకు కేంద్ర మంత్రి ఫెర్నాండెజ్ విజ్ఞప్తి

మంగళూరు, మే 10—గత ప్రభుత్వం చేసిన కొన్ని చెడుపనులను బాగుచేయడం కోసం జనతాపార్టీకి కొంతగడువు ఇవ్వాలని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ మొన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన చెడ్డ పనులవల్ల వస్తువులకు కొరత ఏర్పడి, ధరలు పెరిగాయని ఆయన ఆరోపించారు. ధరల అదుపుకు జనతా ప్రభుత్వం చర్యలు గైకొనగలదని ఆయన హామీ ఇస్తూ, ప్రజలు బాధపడకుండా చూడగలమన్నారు.

జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇక్కడ ఏర్పాటైన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ. గత రెండు నెలలుగా దేశంలో నిమెంటు కొరతను ప్రస్తావించారు. దీనికి కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఆయన నిందించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెసుకు ఇచ్చిన హామీలను కర్తి చేసుకొనడం కోసం సిమెంటు ఉత్పత్తిదారులు బ్లాక్ రేటుకు అమ్ముతున్నారని శ్రీ ఫెర్నాండెజ్ విమర్శించారు.

బరోడా డైనమైట్ కేసులో నిందితులందరినీ తిరిగి విచారణ జరిపించాలని ప్రచారం చేయడంకోసం జాతీయ స్థాయి కమిటీ ఏర్పాటుకావున్న వార్తపై ఆయన వ్యాఖ్యానిస్తూ, ఈదర్య దేశంలోని ప్రజాదుర్బల మనస్తత్వాన్ని తెలుపుతున్నదన్నారు.

కర్ణాటక వర్కింగ్ జర్నలిస్టుల పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, ఎంప పాలనకు వ్యతిరేకంగా పాయుడ పోరాటం జరిపిన నేతాజీ సుభాష్ చంద్రబోస్, ఆయన సహచరులపై తిరిగి విచారణ జరపాలని ఈ దుర్బల మనస్తత్వం వున్న ప్రజలు కోరితే ఏమైపుంచేదని ప్రశ్నించారు.

కాను, తన మిత్రులు నియంతృత్వానికి, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతుని శ్రీ ఫెర్నాండెజ్ అన్నారు.

భవిష్యత్‌లో కూడా నియంతృత్వానికి వ్యతిరేకంగా చేయాలిగినదంతా చేస్తానని, అటువంటి ప్రభుత్వాన్ని పడిగొట్టడానికి హింసాయుత పోరాటం జరపగిలనని ఆయన స్పష్టంగా ప్రకటించారు.

అత్యయికస్థితి కాలంలో నియంతృత్వాన్ని వ్యతిరేకించడానికి ధైర్యం లేకపోయిన జర్నలిస్టులను శ్రీ ఫెర్నాండెజ్ దుయ్యబట్టారు.

కర్ణాటక వర్కింగ్ జర్నలిస్టుల పదమ్సులో ఆయన ఉన్నవిస్తూ, జర్నలిస్టులలో కొంతమంది మినహా మిగిలినవారు పరార్థంగా పనిచేయలేదన్నారు.

స్వతంత్రులకు వ్యతిరేకంగా తన ఉద్యమం, తర్వాత వారు అరెస్టయి, డి సెన్సర్ కు ముందు విచారణలో వున్నప్పుడు, భారత వర్కింగ్ జర్నలిస్టుల పనూయ పత్రిక "వర్కింగ్ జర్నలిస్ట్" తనను స్వతంత్ర ఏజంటుగా చిత్రించిందని శ్రీ ఫెర్నాండెజ్ తెలిపారు.

శ్రీ ఫెర్నాండెజ్ మన్న ఒకరోజు వర్యటనపై స్వస్థలమైన మంగుళూరు వచ్చినపుడు ఆయనకు ఘనస్వాగతం లభించింది. విమానాశ్రయం నుంచి ఆయన తనఇంటికి వెళ్ళారు.

'లభించిన స్వేచ్ఛను అనుభవించలేనివారు'

తనపై విమర్శలపట్ల శ్రీ టి.ఎ. పాయ్ వ్యాఖ్య

న్యూఢిల్లి, మే 10—అభిప్రాయాలను వెల్లడించే స్వేచ్ఛ పునరుద్ధరించినప్పటికి వార్తాపత్రికలు ఎదుర్కొనవలసిన కొంతమందికి యిష్టం లేకపోవడం విచారకరం అని మాజీ కేంద్ర మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ మొన్న అన్నారు.

ఆ స్వేచ్ఛ వున్నా కొంతమంది అసహనం లేనలేనని అది తెలియజేస్తున్నదని ఆయన అన్నారు.

మే అయిదవ తేదీన ఎ ఐ సి సి. సమావేశంలో తాను చేసిన ప్రసంగాన్ని పలువురు యితరి ఎ ఐ సి సి. సభ్యులు చేసిన విమర్శకు సమాధానం చెబుతూ శ్రీ పాయ్ మన్న చేసిన ప్రకటనలో ఆ విషయం చెప్పారు.

శ్రీ సంజయ్‌గాంధి నిరపాలనా వ్యవహారాలలో జోక్యం కలిగించుకొన్నారని తాను చేసిన విమర్శ "దురుద్దేశంతో" కూడినదని బీహార్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండే చేసిన విమర్శను శ్రీ పాయ్ ప్రత్యేకించి సమాధానం చెబుతూ అవి నయం చెప్పారు.

ప్రజలలో తన ప్రతిష్ఠను నెలకొల్పుకోవాలంటే వాస్తవాన్ని కాంగ్రెసు ఎదుర్కొనాలన్నదే తన ఉద్దేశమని ఆయన చెప్పారు.

లోపాలను ఒప్పుకొని, అవసరమైతే నివారణ జరిపిన తరువాత, పేరు మార్పులను పార్టీ నుంచి తొలగించడానికి సిద్ధమైన స్థితే పార్టీ ప్రతిష్ఠను పెంచగలదని ఆయన అన్నారు.

అత్యయిక పరిస్థితి ఎత్తివేసిన తరువాత, పెద్దఎత్తున తొలగించిన తరువాతనే అతిగా జరిగిన అత్యాచారాలు వెల్లడైనాయని అయినా, అంతకు ముందు కూడా, ఎప్పటి లోపాలు జరిగినట్టు తన దృష్టికి వచ్చినప్పుడు, వాటిని ప్రధానమంత్రి దృష్టికి తీసుకొచ్చినట్టు శ్రీ పాయ్ తెలియజేశారు.

మంత్రి పదవికి రాజీనామా చేసి, ప్రచారం దానికి వాస్తవం తెలియజేసినట్టయితే, దానిని గురించి ప్రచారం దానికి తెలిపేది కాదని అన్నారు.

తంజావూర్ జిల్లాలో 8 అసెంబ్లీ సీట్లకు మార్క్సిస్టుల పోటీ

తిరువాయ్యూర్, మే 10 — మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ తంజావూర్ జిల్లా శాఖ తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికలలో తంజావూరు జిల్లాలోని 20 అసెంబ్లీ స్థానాలలో కి స్థానాలకు పోటీ చేస్తుంది.

మొన్న ఇక్కడ జరిగిన మార్క్సిస్టు పార్టీ జిల్లా శాఖ సమావేశంలో ఈనిర్ణయం గైకొన్నారు.

సమావేశానికి శ్రీ ఎస్. శంకరయ్య అధ్యక్షతవహించారు.

ఈ జిల్లాలోని తిరువారూరు, నాగపట్నం నన్నిలం, పూంపుహార్, కుర్తాలం, వేదారణ్యం, తిరువయ్యూర్ అర్తినాడ్ అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీచేయడానికి సమావేశంలో నిశ్చయించారు.

ఈ 8 సీట్లకు ఎన్నికల పద్ధతాన్ని కోసం జనతాపార్టీతో సంప్రతింపులు జరపడానికి నిర్ణయం గైకొన్నారు.

తిరుణాళ్ళ

వెండి, బంగారం ధరలు

బొంబాయి, మే 10—

బంగారం	626.00
వెండి	1,266.00

ధాన్యం—బియ్యం

విజయవాడ, మే 10—

అక్కుపు ధాన్యం క్వింటాల్	90.00
మసూరి "	104.00
మసూరి బియ్యం	185 00
అక్కుపు "	156.00

అపరాలు

విజయవాడ, మే10—

కందులు క్వింటాల్	296.00
మినుములు	270.00
పెసలు	210.00
పెసగలు	160.00

వేరుసెనగ నూనె

విజయవాడ, మే10—

విజయవాడ	915.00
విజయనగరం	933.00

బెల్లం

అనకాపల్లి ఒకటవరకం	174.50
రెండవ రకం	146.50
మూడవరకం	118.50
కాకినాడ గూడెం 1వ రకం	189.00
రెండవ రకం	177.00
మూడవ రకం	159.00

మిర్చి

విజయవాడ 1వ రకం	820.00
రెండవ రకం	720.00

ధనియాలు

విజయవాడ	675.00

కొబ్బరికాయలు

	కొత్తవి	పాతవి
విజయవాడ	700.00	850.00
రాజమండ్రి	700.00	900.00

సంద్యాల మార్కెట్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సంద్యాల, మే 10 —

(క్వింటాలు)	రు.
వరలక్ష్మి ప్రత్తి	590.00
ఎం. సి. యు. 5	600.00
మంగారి	400.00
వేరుసెనగ	302.00
వేరుసెనగ పప్పు	402.00
వేరుసెనగ నూనె	850.00
కొత్తదిండివండు	340.00 నుంచి 380.00
పెసలు	209.00
కందులు	240.00
మినుములు	250.00
పెసగలు	160.00
మసూరి బియ్యం కొత్తవి	186.00
ఉల్లిపాయలు	58.00
పత్తిగొన్నులు	[illegible]
తెల్లగొన్నులు	[illegible]
దనియాలు	625.00
మిర్చి	840.00

రవీంద్ర వర్మతో బెర్లిల్ బోలిన్ చర్చలు

న్యూఢిల్లి, మే 10— అంతర్జాతీయ కార్మిక సంఘం (ఐ ఎల్.ఓ.) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ బెర్లిల్ బోలిన్ మన్న కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రవీంద్ర వర్మను కలుసుకొన్నారు. భారత దేశంలో రెండు రోజులపాటు పర్యటించడానికి బోలిన్ మొన్న ఇక్కడకు వచ్చారు.

మదురైజిల్లాలో భారీవర్షాలు

మదురై, మే10—కడిచిన రెండురోజులలో మదురై జిల్లాలో తీవ్ర దుర్వృష్టికి లోనైన ప్రాంతాలతో సహా పెక్కు ప్రాంతాలలో విస్తృతంగా భారీ వర్షాలు పడ్డట్టు ఇక్కడికి వార్తలు అందాయి.

ఈ వర్షాలవల్ల ఆ ప్రాంతాలలోని ఎండిపోయిన ఇరిగేషన్ చెరువులు, బావులు నీటితో నిండిపోయాయి.

మదురై నగరంలో కుంభవృష్టిగా వర్షం కురిసింది. ఈ ఉదయం కూడా ఆకాశం కారుమబ్బులతో నిండివున్నది ఈ వర్షంవల్ల నగరంలోని నీటి నష్టాయి పరిస్థితి మెరుగుపడింది.

ఈ వర్షాలవల్ల మెట్టపైర్లకు ఎంతో ప్రయోజనం వుంటుందని రైతులు భావిస్తున్నారు.

బైటన్ కప్ హాకీ పోటీలు

ఫైనల్స్‌లో మోహన్ బగన్ జట్టు ఘన విజయం

కలకత్తా, మే 10—బైటన్ కప్ హాకీ చాంపియన్‌షిప్‌ను మోహన్ బగన్ జట్టు గెలుచుకొంది. మన్న ఇక్కడ జరిగిన డబుల్ లెగ్ ఫైనల్‌లో బొంబాయికిచెందిన పశ్చిమ రైల్వే జట్టును మోహన్‌బగన్ జట్టు 3-2 గోల్స్ తేడాతో ఓడించింది.

మొన్న జరిగిన వస్టలెగ్ ఫైనల్స్‌లో 2-1 గోల్స్ ఆధిక్యత సంపాదించిన మోహన్‌బగన్ జట్టుకు, పశ్చిమ రైల్వే జట్టుకు మన్న జరిగిన డబుల్‌లెగ్ ఫైనల్ 'డ్రా' అయింది.

ప్రభాకర్ శర్మ కుటుంబానికి విరాళం

కలకత్తా, మే 10— గత నార్గిన లేకిన ఇక్కడ మరణించిన పశ్చిమ రైల్వే హాకీ క్రీడాకారుడు ప్రభాకర్‌శర్మ కుటుంబానికి మన్న 15,233 రూపాయల విరాళాన్ని అందజేయడం జరిగింది.

నగరంలోని వివిధ క్లబ్‌లు, సంస్థలు, క్రీడాభిమానులు ఈ డబ్బును విరాళంగా ఇచ్చారు. బైటన్ కప్ హాకీ ఫైనల్ అనంతరం పశ్చిమ రైల్వే జట్టు కెప్టెన్ శివదత్తకు ఈ మొత్తాన్ని అందజేశారు.

ఆగాఖాన్ హాకీ పోటీలు

బొంబాయి, మే 10 ఇక్కడ జరుగుతున్న ఆగాఖాన్ హాకీ పోటీలలో మన్న కర్ణాటక XI జట్టు రెండవ రౌండ్‌లోకి ప్రవేశించింది. కర్ణాటక జట్టు 6.3 గోల్స్ తేడాతో బి. ఇ. టి. కిర్క్ జట్టును ఓడించింది.

పాఠశాల వార్షికోత్సవం

తణుకు, మే 10— ఇటీవలి ఇక్కడి బల్లాపరిషత్ బాలురన్యూలు వార్షికోత్సవం ప్రిన్సిపాల్ శ్రీ జి. పట్టాభిరాయణ అధ్యక్షతన జరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీ దామర్ల వెంకట సీతారామయ్య నివేదిక సమర్పించారు. శ్రీ యలమర్తి బాలాయణరావు బహుమతులను పంచారు.

శ్రీ జంపాల మృతిపై న్యాయవిచారణ

జరపాలని ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ విద్యార్థి యూనియన్ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 10— శ్రీ జంపాల చంద్రశేఖర ప్రసాద్ మరణించిన పరిస్థితులపై న్యాయవిచారణ జరపాలని ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ విద్యార్థి యూనియన్ నగర సమావేశం కోరింది. 1975 నవంబరు మొదటి వారంలో కాకినాడలో పట్టుబడి, కీర్తిశేషుడు శ్రీ పీలం రామకృష్ణప్రియుతోపాటు ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ స్థాపకుడు శ్రీ జంపాల చంద్రశేఖర్‌ప్రసాద్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తరువాత అమ్మంజిల్లా చీకటిగుండ్ల వద్ద కాల్చి చంపేశారు.

అలాగే ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి శ్రీ జగన్నాథ్ కూడా అరెస్టు కావించబడి తరువాత కాల్చివేశారు.

అత్యయిక పరిస్థితి పేరిట అనేకమందిని కాల్చివేశారు. కొందరిని కష్టడీ లోకితీసుకున్నారు. చిత్రహింసలు పెట్టారు.

వీటన్నింటి దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం న్యాయ సంఘాన్ని నియమించాలని ఈ సమావేశం కోరింది.

రత్నం టెక్స్‌టైల్స్
texcom
మెయిన్‌రోడ్డు విజయనగరం-1

DELTA PAPER MILLS LIMITED

VENDRA 534 230: A.P.

NOTICE UNDER SECTION 640 (B) (2-b) OF COMPANIES ACT- 1956

Pursuant to Section 640 (B) (2-b) of Companies Act, 1956, notice is hereby given for the information of all the Shareholders of the Company that the monthly remuneration of the Managing Director Sri Bh. Vijayakumar Raju is being enhanced from Rs. 1,000/- to Rs. 3 000/- effective from 4th May 1977, the day on which a resolution was passed by the Extraordinary General Metting of the Company. There will, however, be no change in the perquisites to be allowed to him.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు (ఆర్ అండ్ బి) డిపార్టుమెంటు

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆర్ & బి: వరంగల్ సర్కిల్, హనుమకొండ—506 001

టెండరు నోటీసు నెం. 6/77—78 ది. 25-4-1977

దిగువ తెలియచేయబడిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు రిజిస్టర్డు కంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధి చెందిన సంస్థల నుంచి ఆయా పనులకు ఎదురుగా తెలియచేయబడిన తేదీలలో మ॥ గం. 3-30ల వరకు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్ & బి వరంగల్ సర్కిల్ హనుమకొండవారిచే కోరబడుచున్నవి.

తిరిగి అదేరోజు సా॥గం. 4-00 ల (I.S.T.)కు టెండర్లు తెరవబడును. టెండరుదారుల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడుదురు.

క్రమ సంఖ్య	పనియొక్క పేరు	కంట్రాక్టు తరగతి	ఎర్నెస్టుమని మొత్తం: టెండరు ఫారం తో కలిపి చెల్లించవలసిన మొత్తం	ఎర్నెస్టుమని మొత్తం: ఎర్నెస్టుమని డిపాజిట్ రూపేణా చెల్లించవలసిన మొత్తం	టెండరు ఫారం అమ్మే తేదీ మరియు సమయం	టెండరు అమ్మే స్థలం	టెండరు స్వీకరించే తేదీ మరియు సమయం	టెండరు తెరవబడు తేదీ మరియు సమయం	టెండరు తెరవబడు స్థలం	టెండరు అమ్మే తేదీ మరియు సమయం	టెండరు స్వీకరించే తేదీ మరియు సమయం	టెండరు తెరవబడు తేదీ మరియు సమయం
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1.	అమ్మం జిల్లా వద్ద పోరిస్యూపెడ్ గెస్ట్ హౌస్ నిర్మాణం (కురడలా పని) (మూడవ పిలుపు)	రు. రూ.	3 000/-	2 000/-	ఇ. ఇ. ఆర్ అండ్ బి డివిజన్ అమ్మం	12 నెం.	104.50	16.5.1977	19.5.77 & 20.5.1977	25.5.1977	III అంతస్తు

టెండరు డాక్యుమెంట్లు మరియు స్పెసిఫికేషన్లు పైన తెలియచేయబడిన తేదీలో సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి.ఆర్ & బి వరంగల్లు సర్కిల్ హనుమకొండ వారి కార్యాలయము నుండి ఎలా చేయుటకు ఏ రోజునైనా పొందవచ్చును.

నోటు: 1) టెండరు డాక్యుమెంట్లు జరీదు ఇవ్వబడెంటు ప్రైజరీ లేదా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మరియు దాని బ్రాంచీలలో దిగువ తెలియచేయబడిన హెడ్ ఆఫ్ అకౌంట్‌కు డిపాజిట్ చేయాలి

Major Head 882 Cash remittances and adjustments between officers rendering Accounts the same Accountant General Accounts Officer.

Minor Head Public works Remittances (1) in favour of Executive Engineer: R/B: Division mentioned in column 6 of the notice and the challan should accompany the application.

2. ఎర్నెస్టుమని డిపాజిట్ దిగువ తెలియచేయబడిన హెడ్ ఆఫ్ అకౌంట్‌కి చెల్లించాలి.

Major Head: 843 Civil Deposits.

Minor Head: Revenue Deposits (1) K. Deposits and Advances (b) Deposits not bearing interest In favour of the Executive Engineer: P.W.D. R & B: Division mentioned in column 6 of the Notice.

3 ఎస్ డి మరియు ఎఫ్ ఎస్ డిగా రన్నింగ్ అకౌంట్ బిల్లుల నుంచి 7½% పట్టుకోబడును.

4 టెండరు ఫారాలు వారి పేరు అంకెలలోను మరియు అక్షరాలలోను తెలియచేయాలి. వ్రాయి అయితేనుకు మొత్తము తెలియచేయాలి.

5 టెండరు పెట్టేటప్పుడు చెల్లించిన పొడుగు ఎటి పరిస్థితులలోనూ వాపసు ఇవ్వబడదు లేక తదుపరి పిలుపులకు లేక ఏదేని ఎక్కౌంటుకు పద్దుచేయబడదు

6 ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారము—టెండర్లను ఆమోదించు అధికారులు రిజర్వు చేసుకొని వున్నారు

7 టెండరుదారు వారి రేట్లు అంకెలలోను మరియు అక్షరాలలోను తెలియచేయాలి. వ్రాయి అయితేనుకు మొత్తము తెలియచేయాలి.

8 ఆయా ఇన్‌కంటాక్స్ అధికారుల నుంచి పొందిన ఇన్‌కం టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ నకలు అయినారు అప్పుడుండు దాఖలు చేయాలి.

9 రిజిస్టర్డ్ అయినట్లు దాఖలా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ యొక్క సర్టిఫైడ్ కాపీ దాఖలు చేసిన పిమ్మట దరఖాస్తు పై రిజిస్టర్డు కంట్రాక్టర్లకు మాత్రమే టెండరు డాక్యుమెంట్లు జారీ చేయబడును

10 డిపాంజిట్ రిసిప్టు లేదా ఎలాను ఇతరులు దరఖాస్తు ఎరవేలింపబడదు.

(సం) పి. వెంకన్న
సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్ & బి:
వరంగల్ సర్కిల్, హనుమకొండ

Advt 77/6.5.77

పిల్లలు...పెళ్ళిళ్ళు, కట్నాలు...కానుకలు.....



Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-520010. Editor: Nanduri Ramamohana Rao